# హైదరాబాద్ పల్స్

జాతీయ తెలుగు దినపత్రిక

దేశం ముఖ్యం.... దేశ ప్రజల భద్రత ముఖ్యం.... మతం కాదు...

epaper.hyderabadpulsenews.in



విలేకరులు కావలెను

హైదరాబాద్ పల్స్

"ఎంతకైనా తెగిస్తాం... ప్రజల గొంతుకై నిలుస్తాం" అనే నినాదంతో రెండు తెలుగు రాష్ట్రాల్లో ప్రారంభించిన హైదరాబాద్ పల్స్ జాతీయ దినపత్రికకు తెలుగు రాష్ట్రాలలోని అన్ని మండల, నియోజకవర్గాల, జిల్లాల వ్యాప్తంగా విలేకరులు కావలెను. * సీనియర్లకు ప్రాధాన్యత కలదు.

సంప్రదించవలసిన ఫోన్ నెంబర్స్

- Dr. RAHUL KUMAR 9989834020

- K. Naveen Kumar 94406 53413

www.hyderabadpulse.com HyderabadPulse @hyderabad



సీఈఓ : కె నవీన్ కుమార్ | ఎడిటర్: డా. రాహుల్ కుమార్ | సంపుటి: 03 | సంచిక : 147 | పేజీలు : 08 | శుక్రవారం | 04-06-2026 | వెల :4/-

SIMULTANEOUSLY PUBLISHED FROM HYDERABAD, SANGAREDDY, WARANGAL, MANCHIRYAL, VIJAYWADA, GUNTUR, KURNOOL, TIRUPATI, KADAPA, BENGALURU, MUMBAI, CHENNAI, DELHI.


## పవన్ సభకు అనుమతి ఎందుకు ఇవ్వలేదు?

**తెలంగాణ బీజేపీ అధ్యక్షుడు రామ్‌చందర్ రావు**

- కాంగ్రెస్, బీఆర్ఎస్ పార్టీల గుండెల్లో రైళ్లు పరిగెడుతున్నాయని ఎద్దేవా
- ఎవరైనా, ఎక్కడైనా సభ పెట్టుకునే హక్కు ఉందని వ్యాఖ్య
- రాజకీయ పరిస్థితులను బట్టి తెలంగాణలో పొత్తు ఉంటుందని వివరణ
- జనసేనతో పొత్తుపై హైకమాండ్ నిర్ణయం తీసుకుంటుందని వెల్లడి



2

**హైదరాబాద్ పల్స్,హైదరాబాద్**

తెలంగాణలో జనసేన అధినేత పవన్ కల్యాణ్ సభ పెడతానంటే కాంగ్రెస్, బీఆర్ఎస్ పార్టీల గుండెల్లో రైళ్లు పరిగెడుతున్నాయని రాష్ట్ర బీజేపీ అధ్యక్షుడు

## అమీర్‌పేట్ లో.... అగ్నిప్రమాదం

**భారీగా ఆస్తి నష్టం**

- అమీర్‌పేట షాపింగ్ కాంప్లెక్స్‌లో అగ్నిప్రమాదం
- షాపింగ్ కాంప్లెక్స్ రెండో అంతస్తులోని దుకాణంలో మంటలు
- అమీర్‌పేటలోని షాపింగ్ కాంప్లెక్స్‌లో భారీగా ఎగిసిపడ్డ మంటలు
- కేఎస్ఆర్ ఫ్యాషన్స్ అనే దుకాణంలో చెలరేగిన మంటలు
- కాసేపు మెట్రో సేవలకు అంతరాయం



2

**హైదరాబాద్ పల్స్,హైదరాబాద్**

హైదరాబాద్ నగరంలో అమీర్‌పేటలో అగ్నిప్రమాదం చోటుచేసుకుంది. మెట్రో పిల్లర్ నంబర్ 1043 వద్ద ఉన్న షాపింగ్ కాంప్లెక్స్ రెండో అంతస్తులోని కేఎస్ఆర్ ఫ్యాషన్స్ దుకాణంలో మంటలు భారీగా ఎగిసిపడ్డాయి. ఫైర్ సిబ్బంది ఘటనాస్థలికి చేరుకుని 8 ఫైర్ ఇంజన్లతో మంటలు ఆర్పారు. ప్రమాద తీవ్రత అధికంగా ఉండటంతో కాంప్లెక్స్‌లోని ఇతర దుకాణాలకూ సైతం మంటలు వ్యాపించాయి. అప్రమత్తమైన పోలీసులు ఇతర దుకాణాల్లోని వారిని ఖాళీ చేయించారు. పోలీస్, ఫైర్, హైడ్రా, ఎస్డీఆర్ఎఫ్, జీహెచ్ఎంసీ సిబ్బంది ప్రమాద స్థలంలో సహాయక చర్యలు చేపట్టారు. ప్రమాదంలో భారీగానే ఆస్తి నష్టం అమీర్‌పేటలోని ప్రధాన రహదారికి సమీపంలోని షాపింగ్ కాంప్లెక్స్ వద్ద ప్రమాదం జరగడంతో ట్రాఫిక్ జామ్ అయింది. ఈ ప్రమాదంలో ఇప్పటివరకు ప్రాణనష్టంపై సమాచారం లేదు. ఆస్తినష్టం మాత్రం భారీగానే జరిగినట్లుగా తెలుస్తోంది. మంటలు భారీగా



2

## వ్యాఖ్యలు నవ్వొచ్చేలా ఉన్నాయి

- అమరావతిపై జగన్ వ్యాఖ్యలు నవ్వొచ్చేలా ఉన్నాయి: మంత్రి నారాయణ
- అమరావతి ప్రాంత రైతుల మధ్య విభేదాలు సృష్టించే ప్రయత్నం చేస్తున్నారన్న నారాయణ
- రాజధాని ప్రాంతాన్ని అస్థిరపరచాలని చూస్తున్నారని మండిపాటు
- జగన్ క్షేత్రస్థాయి వాస్తవాలను తెలుసుకుని మాట్లాడాలని హితవు



2

## వైసీపీ మాజీ ఎమ్మెల్యే బెయిల్ పిటిషన్..

**తెలంగాణ హైకోర్టు నోటీసులు**

- భూకబ్జా ఆరోపణలు ఎదుర్కొంటున్న బొల్లా బ్రహ్మనాయుడు
- హైదరాబాద్ నార్సింగి పోలీస్ స్టేషన్ లో కేసు నమోదు
- అరెస్ట్ చేయకుండా ముందస్తు బెయిల్ పిటిషన్ దాఖలు

## బాల్క సుమన్‌ను కలిసిన కేటీఆర్




- చంచల్‌గూడ జైల్లో బాల్క సుమన్‌ను కలిసిన కేటీఆర్
- సింగరేణి ఆస్తులను ధ్వంసం చేయాలంటూ బాల్క సుమన్ వ్యాఖ్యలు
- చంచల్‌గూడ జైల్లో రిమాండ్ ఖైదీగా ఉన్న సుమన్
- కేటీఆర్‌తో పాటు జైలుకు వెళ్లిన తలసాని, సుధీర్ రెడ్డి

**హైదరాబాద్ పల్స్,హైదరాబాద్**

చంచల్‌గూడ కేంద్ర కారాగారంలో రిమాండ్ ఖైదీగా ఉన్న బీఆర్ఎస్ మాజీ ఎమ్మెల్యే బాల్క సుమన్‌ను ఆ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఈరోజు ములాఖత్‌లో కలిశారు. కేటీఆర్‌తో పాటు పార్టీ సీనియర్ నేతలు తలసాని శ్రీనివాస్ యాదవ్, సుధీర్ రెడ్డి కూడా బాల్క సుమన్‌ను పరామర్శించిన వారిలో ఉన్నారు. జైల్లో ఉన్న సుమన్‌కు పార్టీ పూర్తి అండగా ఉంటుందని ఈ

## పాలమూరు పర్యటనలో... సీఎం రేవంత్ రెడ్డి

- కాళ్రేవుపల్లి ఎత్తిపోతల పథకం పనుల పరిశీలన
- పాలమూరు ప్రాజెక్టుల సందర్శనలో భాగంగా
- ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మక్తల్ పర్యటన
- కాట్రేవుపల్లిలోని మక్తల్-నారాయణపేట-కొడంగల్ ఎత్తిపోతల పథకం పనుల పరిశీలన
- సీఎంతో పాటు కర్ణాటక మంత్రి బోసురాజు



2

**హైదరాబాద్ పల్స్,మహబూబ్ నగర్**

ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఉమ్మడి మహబూబ్ నగర్ జిల్లా పర్యటన మొదలైంది. నారాయణపేట జిల్లా మక్తల్‌లో పర్యటిస్తున్నారు. పాలమూరు ప్రాజెక్టుల సందర్శనలో భాగంగా

## నేటి నుంచి భూముల ధరల పెంపు

**: మంత్రి పొంగులేటి**

2

## రూపాయి కూడా తేలేదు

**కిషన్ రెడ్డి, బండి సంజయ్ లపై కడియం శ్రీహరి ఫైర్**

- కాజీపేట రైల్వే డివిజన్ ను తక్షణమే ఏర్పాటు చేయాలని డిమాండ్
- రేవంత్ పై కేటీఆర్ వాడుతున్న భాష సరికాదని వ్యాఖ్య

2



## గుడ్‌న్యూస్..

**ఎట్టకేలకు కేరళను తాకిన రుతుపవనాలు**

- మూడు రోజులు ఆలస్యంగా దేశంలోకి ప్రవేశం
- దేశవ్యాప్త వర్షాకాలానికి ఆరంభం
- రైతుల్లో కొత్త ఆశలు జులై మధ్య నాటికి దేశమంతటా విస్తరించే అవకాశం
- దేశ ఆర్థిక వ్యవస్థకు ఊరటనిచ్చే వార్త

2



## చరిత్రలో చిరస్థాయిగా నిలిచిపోతుంది

- జూన్ 4వ తేదీ ఏపీ చరిత్రలో చిరస్థాయిగా నిలిచిపోతుంది: చంద్రబాబు
- ఎన్నికల ఫలితాలు వచ్చిన రోజు సందర్భంగా చంద్రబాబు భావోద్వేగం
- రాష్ట్ర వికాసం కోసం ప్రజలు స్పష్టమైన తీర్పునిచ్చిన రోజు అన్న చంద్రబాబు
- రాష్ట్రాన్ని పునర్నిర్మించే బాధ్యతను తమ భుజాలపై పెట్టారని వ్యాఖ్య

2



**హైదరాబాద్ పల్స్,అమరావతి**

ఆంధ్రప్రదేశ్ రాజకీయాల్లో సంచలన విజయాన్ని నమోదు చేసి, కూటమి ప్రభుత్వం అధికారంలోకి రావడానికి పునాది పడిన రోజును గుర్తుచేసుకుంటూ ముఖ్యమంత్రి చంద్రబాబు సోషల్ మీడియా వేదికగా ఒక భావోద్వేగ పోస్ట్ పెట్టారు. 2024 జూన్ 4వ తేదీ (ఎన్నికల

## మళ్లీ డీలిమిటేషన్ బిల్లు

***ప్రాంతీయ పార్టీలతో కేంద్రం రహస్య సంప్రదింపులు!***

- డీలిమిటేషన్ బిల్లుపై కేంద్రం మరోసారి కసరత్తు చేస్తున్నట్లు సమాచారం
- 2029 ఎన్నికల లోపే పూర్తి చేయాలని యోచన
- ప్రాంతీయ పార్టీలతో కేంద్రం సంప్రదింపులు
- గతంలోని వ్యతిరేకతను దృష్టిలో ఉంచుకొని ఆచితూచి అడుగులు
- ఏకాభిప్రాయం కోసం ముందస్తు చర్చలు

**హైదరాబాద్ పల్స్,ఢిల్లీ**

నియోజకవర్గాల పునర్విభజన బిల్లును మరోసారి తెచ్చే యోచనలో కేంద్రం ఉన్నట్లు తెలుస్తోంది. 2029 లోక్‌సభ ఎన్నికల కంటే ముందే ఈ ప్రక్రియను పూర్తి చేయడానికి కసరత్తు చేస్తోందని ప్రభుత్వ వర్గాలు తెలిపాయి. అయితే ఇది సున్నితమైన అంశం కావడంతో ఎలాంటి వివాదాలకు తావులేకుండా రాజకీయంగా ఏకాభిప్రాయం సాధించాలని ప్రభుత్వం యత్నిస్తున్నట్లు సదరు

2





2

## దమ్ముంటే నన్ను అరెస్ట్ చేయండి

**పేర్ని నాని సవాల్**

- బియ్యం దొంగతనం చేశానని తనపై ఆరోపణలు చేస్తున్నారన్న పేర్ని నాని
- దమ్ముంటే విచారణ జరిపి జైల్లో పెట్టాలని సవాల్
- డీఎస్సీలో చేసిన పాపాలు చంద్రబాబును, మంత్రులను వదిలిపెట్టవని వ్యాఖ్య

# పవన్ సభకు అనుమతి ఎందుకు ఇవ్వలేదు?

మొదటి పేజీ రువాయి

ఎన్. రామచందర్ రావు విమర్శించారు. ప్రజాస్వామ్య దేశంలో ఎవరైనా, ఎక్కడైనా సభ పెట్టుకునే హక్కు ఉందని స్పష్టం చేశారు. హైదరాబాద్‌లో జనసేన సభకు ఎందుకు అనుమతి ఇవ్వలేదని ప్రశ్నించారు. కాంగ్రెస్, బీఆర్ఎస్ పార్టీలు ఉద్దేశపూర్వకంగానే మళ్లీ తెలంగాణ సెంటిమెంట్‌ను రెచ్చగొట్టాలని చూస్తున్నాయని ఆరోపించారు. ఈ రెండు పార్టీలను ప్రజలు పూర్తిగా తిరస్కరించే పరిస్థితి వచ్చిందని  అన్నారు. అందుకే తమ ఉనికిని కాపాడుకోవడానికే మళ్లీ ప్రాంతీయ సెంటిమెంట్‌ను వాడుకుంటున్నాయని మండిపడ్డారు. గతంలో ప్రత్యేక రాష్ట్ర ఏర్పాటును తీవ్రంగా వ్యతిరేకించిన ఎంఐఎంతో బీఆర్ఎస్ కలిసి పనిచేయలేదా? అని ఆయన నిలదీశారు. అది తెలంగాణ వ్యతిరేక శక్తులతో పనిచేసినట్లు అవ్వదా? అంటూ ప్రశ్నించారు.రాజకీయ పరిస్థితులను బట్టి తెలంగాణలో పొత్తుపై ముందుకెళ్తామని రామచందర్ రావు స్పష్టం చేశారు. జనసేనతో పొత్తుపై పార్టీ అధిష్ఠానం తుది నిర్ణయం తీసుకుంటుందని వెల్లడించారు.

# బాల్క సుమన్‌ను కలిసిన కేటీఆర్

మొదటి పేజీ రువాయి

సందర్భంగా కేటీఆర్ భరోసా ఇచ్చారు.
అసలు కేసు నేపథ్యం ఏంటి?
సింగరేణి కాలరీస్ ఆస్తులను ధ్వంసం చేయాలంటూ, రైలు పట్టాలు కోసేయాలంటూ బాల్క సుమన్ ఇటీవల రెచ్చగొట్టే వ్యాఖ్యలు చేశారు. ఈ క్రమంలో ఆయనపై నాంపల్లి పోలీస్ స్టేషన్‌లో కేసు నమోదైంది. ఆ తర్వాత ఈ కేసును బంజారాహిల్స్ పోలీస్ స్టేషన్‌కు బదిలీ చేశారు. గడిచిన మే 26న తెలంగాణ భవన్‌లో బీఆర్ఎస్ నిర్వహించిన బహిరంగ సభలో బాల్క సుమన్ వివాదాస్పద వ్యాఖ్యలు చేశారని పేర్కొంటూ.. సింగరేణి కాలరీస్‌కు చెందిన జూనియర్ అసిస్టెంట్ ఆనంద్ ఇచ్చిన ఫిర్యాదు మేరకు పోలీసులు ఈ అరెస్ట్ చర్యలు చేపట్టారు.

# చరిత్రలో చిరస్థాయిగా నిలిచిపోతుంది

మొదటి పేజీ రువాయి

ఫలితాలు వచ్చిన రోజు) ఆంధ్రప్రదేశ్ చరిత్రలో ఎప్పటికీ చిరస్థాయిగా నిలిచిపోతుందని ఆయన పేర్కొన్నారు.రాష్ట్రంలో గత ప్రభుత్వంలో ఐదేళ్లుగా సాగిన విధ్వంసకాండకు పూర్తిగా స్వస్తి పలికి.. రాష్ట్రాన్ని మళ్లీ వికాసం వైపు, ప్రగతి వైపు నడిపించాలని ఆంధ్రప్రదేశ్ ప్రజలు ఎంతో స్పష్టమైన తీర్పునిచ్చిన రోజు ఇదని చంద్రబాబు గుర్తుచేసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన ప్రజలకు ఒక కీలక సందేశాన్ని ఇచ్చారు. ప్రజలు తమకు అప్పగించింది కేవలం 'అధికారాన్ని' కాదని.. కోలుకోలేని స్థితికి చేరిన రాష్ట్రాన్ని మళ్లీ పునర్నిర్మించే ఒక 'గొప్ప బాధ్యతను' తమ భుజాలపై పెట్టారని ఆయన వ్యాఖ్యానించారు.కూటమి ప్రభుత్వం ప్రతిక్షణం ప్రజల ఆశలు, ఆకాంక్షలను నెరవేర్చేందుకే పనిచేస్తుందని సీఎం స్పష్టం చేశారు. సంక్షేమం, అభివృద్ధి, సుపరిపాలన అనే మూడు ప్రధాన లక్ష్యాలతో తమ ప్రభుత్వం ముందుకు సాగుతోందని చెప్పారు. సమాజంలో ఎలాంటి అసమానతలు లేని వాతావరణాన్ని నిర్మించడం, రాష్ట్రంలోని అన్ని ప్రాంతాలను సమానంగా అభివృద్ధి చేయడమే తమ అల్టిమేట్ గోల్ అని తేల్చి చెప్పారు.రాష్ట్రాన్ని అటు ఆరోగ్యంగా, ఇటు ఆర్థికంగా బలోపేతం చేసి.. ప్రజలందరి ముఖాల్లో సంతోషం చూడాలన్నదే తమ ప్రభుత్వ దృఢ సంకల్పమని చంద్రబాబు పేర్కొన్నారు. ఈ రోజు రాష్ట్ర ప్రజలంతా గర్వపడేలా తాము పాలన సాగిస్తున్నామనే విషయాన్ని ఎంతో వినమ్రంగా ప్రకటిస్తున్నానని ఆయన అన్నారు. ఏపీలో కూటమి ప్రభుత్వ ఏర్పాటుకు, రాష్ట్ర అభివృద్ధికి అడుగడుగునా మద్దతుగా నిలిచిన ప్రతి ఒక్కరికీ పేరుపేరునా ధన్యవాదాలు తెలుపుతూ, "జై ఆంధ్రప్రదేశ్" అంటూ చంద్రబాబు తన ట్వీట్‌ను ముగించారు.

# వైసీపీ మాజీ ఎమ్మెల్యే బెయిల్ పిటిషన్..

మొదటి పేజీ రువాయి

దాదాపు రూ.1,500 కోట్ల విలువైన భూములను కబ్జా చేయడానికి ప్రయత్నించారనే తీవ్ర ఆరోపణలు ఎదుర్కొంటున్న వైసీపీ మాజీ ఎమ్మెల్యే బొల్లా బ్రహ్మనాయుడు ముందస్తు బెయిల్ పిటిషన్ పై తెలంగాణ హైకోర్టులో కీలక విచారణ జరిగింది. ఈ ల్యాండ్ గ్రాబింగ్ వివాదంలో నార్సింగి పోలీసులు తనతో పాటు మరికొందరిపై నమోదు చేసిన కేసులో అరెస్ట్ కాకుండా ఉండేందుకు ఆయన ముందస్తుగా న్యాయస్థానాన్ని ఆశ్రయించారు.ఈ పిటిషన్‌ను పరిశీలించిన హైకోర్టు.. ఈ వ్యవహారంపై పూర్తి వివరాలతో స్పందించాలంటూ అటు నార్సింగి పోలీసులకు, ఇటు తెలంగాణ ప్రభుత్వానికి నోటీసులు జారీ చేసింది. ఈ కేసుకు సంబంధించిన పూర్తి సమాచారం, ఆధారాలతో కూడిన కౌంటర్ దాఖలు చేయాలని అధికారులను న్యాయస్థానం ఆదేశించింది.ఇరుపక్షాల ప్రాథమిక వాదనలను విన్న అనంతరం, హైకోర్టు ఈ కేసు తదుపరి విచారణను ఈనెల 11వ తేదీకి వాయిదా వేసింది.

# పాలమూరు పర్యటనలో... సీఎం రేవంత్ రెడ్డి

మొదటి పేజీ రువాయి

ముఖ్యమంత్రి, మంత్రులు కాట్రావుపల్లిలో ఎత్తిపోతల పథకం, ప్రతిపాదిత బ్యారేజీలపై ఏర్పాటు చేసిన ఫొటో గ్యాలరీ వీక్షించారు. సీఎంతో పాటు కర్ణాటక మంత్రి బోసురాజు కూడా మక్తల్ చేరుకున్నారు. కాట్రేవుపల్లిలోని మక్తల్–నారాయణపేట–కొడంగల్ ఎత్తిపోతల పథకం గురించి అధికారులు వివరించారు. అనంతరం ఎత్తిపోతల పనుల పరిశీలనకు సీఎం బయలుదేరి వెళ్లారు. ఈ పథకం ఫేజ్–1లో ప్రస్తుతం పంప్ హౌస్, కెనాల్ పనులు జరుగుతున్నాయి. పనుల పురోగతిపై అధికారులను అడిగి తెలుసుకున్నారు.

# వ్యాఖ్యలు నవ్వొచ్చేలా ఉన్నాయి

మొదటి పేజీ రువాయి

ఆంధ్రప్రదేశ్ రాజధాని అమరావతి విషయంలో వైసీపీ అధినేత జగన్ చేసిన వ్యాఖ్యలపై రాష్ట్ర మున్సిపల్ పరిపాలన, పట్టణాభివృద్ధి శాఖ మంత్రి పి. నారాయణ తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు. అమరావతి ప్రాంతంలో రైతుల మధ్య విభేదాలు సృష్టించి, రాజధాని ప్రాంతాన్ని అస్థిరపరచాలని వైసీపీ కుట్రలు చేస్తోందని ఆయన ఆరోపించారు.అమరావతిలో పర్యటించిన మంత్రి నారాయణ మీడియాతో మాట్లాడుతూ.. "వైసీపీ కావాలనే రైతులను రెచ్చగొడుతూ గొడవలు పెట్టాలని చూస్తోంది. ఇప్పుడు అమరావతిపై కమిటీలు వేస్తామనడం నవ్వొచ్చేలా ఉంది. ఒక మాజీ ముఖ్యమంత్రిగా జగన్ క్షేత్రస్థాయి వాస్తవాలను తెలుసుకుని మాట్లాడాలి" అని హితవు పలికారు. రాజధాని ప్రాంతంలో ఇప్పటికే రోడ్లు, వంతెనలు, భవనాలు, పైప్‌లైన్ల నిర్మాణం జరిగిపోయిన తర్వాత.. మళ్లీ రైతులకు భూములు తిరిగి ఇచ్చేస్తామంటూ వైసీపీ చెప్తున్న మాటల్లో ప్రాక్టికాలిటీ ఎక్కడుందని ఆయన ప్రశ్నించారు.రాజధాని ప్రాంతంలో జరుగుతున్న పలు అభివృద్ధి పనులను క్షేత్రస్థాయిలో మంత్రి పరిశీలించారు. కొండవీటి వాగు అభివృద్ధి పనులతో పాటు.. చీ9, చీ8, చీ7 రోడ్లపై ఈ వాగుపై నిర్మిస్తున్న ప్రధాన వంతెనల ప్రగతిని ఆయన సమీక్షించారు. రాబోయే వర్షాకాలాన్ని దృష్టిలో ఉంచుకుని, వంతెనల కింద నీటి ప్రవాహానికి ఎలాంటి అడ్డుకువలు లేకుండా నిలిచిపోయిన మట్టిని తక్షణమే తొలగించాలని అధికారులను ఆదేశించారు. అలాగే అవసరమైన చోట్ల కొండవీటి వాగును మరింత వెడల్పు చేయాలని చెప్పారు. వీటితో పాటు నీరుకొండ వద్ద నిర్మిస్తున్న జలాశయం పనులను కూడా ఆయన పరిశీలించారు. భారీ వర్షాల వల్ల ఎలాంటి సవాళ్లు ఎదురైనా తట్టుకునేలా, నిర్దేశిత గడువులోగా రాజధాని పనులన్నింటినీ పూర్తి చేయాలని అధికారులను మంత్రి ఆదేశించారు.

# గుడ్‌న్యూస్..

మొదటి పేజీ రువాయి

దేశవ్యాప్తంగా ఎంతో కాలంగా ఎదురుచూస్తున్న నైరుతి రుతుపవనాలు ఎట్టకేలకు కేరళ తీరాన్ని తాకాయి. ఈ విషయాన్ని భారత వాతావరణ శాఖ గురువారం అధికారికంగా ప్రకటించింది. సాధారణంగా జూన్ 1వ తేదీన రావాల్సిన రుతుపవనాలు, ఈసారి మూడు రోజులు ఆలస్యంగా వచ్చాయి. కేరళ తీరంలో వాతావరణం అనుకూలంగా మారడంతో ఇవి దేశంలోకి ప్రవేశించినట్లు శాస్త్రవేత్తలు తెలిపారు. నాలుగు నెలల పాటు సాగే వర్షాకాలానికి ఇది ఆరంభం అని చెప్పవచ్చు. ఈ వార్తతో దేశంలోని రైతులు, మార్కెట్ వర్గాలు, ఆర్థిక నిపుణుల్లో కొత్త ఉత్సాహం నెలకొంది.భారత్‌లో వ్యవసాయ రంగం ఎక్కువగా వర్షాలపైనే ఆధారపడి సాగుతోంది. మొత్తం సాగవుతున్న భూమిలో దాదాపు 51 శాతం ప్రాంతానికి ఈ రుతుపవన వర్షాలే ప్రధాన ఆధారం. కోట్లాది మంది ప్రజల జీవనోపాధి, గ్రామీణ ప్రాంతాల ఆదాయం ఈ వానలపైనే ఆధారపడి ఉన్నాయి. రుతుపవనాలు సకాలంలో వస్తేనే పంటల దిగుబడి పెరిగి, నిత్యావసర వస్తువుల ధరలు అదుపులో ఉంటాయి. వర్షాల వల్ల గ్రామీణ ప్రజల కొనుగోలు శక్తి పెరిగి, దేశ ఆర్థిక వృద్ధికి ఎంతగానో దోహదపడుతుందని నిపుణులు భావిస్తున్నారు.కేరళను తాకిన ఈ రుతుపవనాలు రాబోయే రోజుల్లో దశలవారీగా దేశంలోని ఇతర ప్రాంతాలకు విస్తరిస్తాయి. జులై మధ్య నాటికి దేశం మొత్తాన్ని కమ్ముకునే అవకాశం ఉందని వాతావరణ శాఖ పేర్కొంది. రాబోయే కొన్ని వారాల పాటు ఇవి ఎంత వేగంగా ముందుకు సాగుతాయనేది చాలా కీలకంగా మారనుంది.

# అమీర్‌పేట అగ్నిప్రమాదం

మొదటి పేజీ రువాయి

వ్యాపించడం, సిటీ నడిబొడ్డున కావడంతో స్థానికులు భయాందోళనకు గురయ్యారు. పిల్లల బుక్స్, బట్టల షాపింగ్ కోసం వచ్చిన వారు మంటలను చూసి దిగ్భ్రాంతి చెందారు. ఫైరింజన్లతో పాటు వాటర్ వర్క్స్ ట్యాంకర్లు తెప్పించి అధికారులు మంటలార్పారు.ప్రత్యామ్నాయ మార్గాలను ఎంచుకోవాలని విజ్ఞప్తి : అమీర్‌పేటలోని శ్రీనివాసనగర్ వెస్ట్, మెట్రో పిల్లర్ నంబర్‌ూ1043 సమీపంలో ఉన్న కెఎస్సార్ ఫ్యాషన్స్‌లో అగ్నిప్రమాదం సంభవించినట్లు వీసీ సజ్జనార్ తెలిపారు. "అత్యవసర సహాయక చర్యల కారణంగా, అమీర్‌పేట నుండి ఎస్సార్ నగర్ మార్గంలో వాహనాల రాకపోకలకు అంతరాయం ఏర్పడింది. దీనివల్ల ఈ ప్రాంతంలో ట్రాఫిక్ జామ్ అయ్యింది. వాహనదారులు ఈ మార్గంలో ప్రయాణించకుండా ప్రత్యామ్నాయ మార్గాలను ఎంచుకోవాలని విజ్ఞప్తి చేస్తున్నాం, విధుల్లో ఉన్న ట్రాఫిక్, అత్యవసర సిబ్బందికి సహకరించాలని ప్రజల్ని కోరుతున్నాం" అని ఎక్స్ వేదికగా తెలిపారు.

మెట్రో సేవలకు అంతరాయం

అమీర్‌పేటలో అగ్ని ప్రమాదంతో మెట్రో సేవలకు అంతరాయం ఏర్పడింది. ప్రమాద స్థలంలో దట్టంగా పొగలు అలుముకోవడంతో మెట్రో రైల్ రాకపోకలు కొద్దిసేపు నిలివేశారు. ప్రమాదం తీవ్రత తగ్గిన తరువాత మెట్రో సేవలు పునరుద్ధరించారు.

# దమ్ముంటే నన్ను అరెస్ట్ చేయండి

మొదటి పేజీ రువాయి

ఆంధ్రప్రదేశ్ రాజకీయాల్లో డీఎస్సీ, స్పోర్ట్స్ కోటా ఉద్యోగాల భర్తీ వ్యవహారం ఇప్పుడు తీవ్ర దుమారం రేపుతోంది. ఈ అంశంపై వైసీపీ సీనియర్ నేత, మాజీ మంత్రి పేర్ని నాని కూటమి ప్రభుత్వంపై ధ్వజమెత్తారు. సీఎం చంద్రబాబు, మంత్రులు అనిత, కొల్లు రవీంద్రలను టార్గెట్ చేస్తూ తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు. మచిలీపట్నం అసెంబ్లీ నియోజకవర్గ ప్రత్యేక ఓటర్ల జాబితా సవరణ అవగాహన సదస్సులో మాట్లాడిన ఆయన.. ప్రభుత్వానికి ఒక సవాల్ విసిరారు."నేను బియ్యం దొంగతనం చేశానని నాపై ఆరోపణలు చేస్తున్నారు. మీకు నిజంగా ధైర్యముంటే, నాపై విచారణ జరిపించి నన్ను జైల్లో పెట్టండి. 2029 నాటికి చంద్రబాబు ప్రభుత్వం కచ్చితంగా పడిపోతుంది. అంతవరకు మీకు చేతనైతే, దమ్ముంటే నన్ను అరెస్ట్ చేయండి" అంటూ పేర్ని నాని సంచలన వ్యాఖ్యలు చేశారు.స్పోర్ట్స్ కోటా నియామకాల్లో పెద్ద ఎత్తున అక్రమాలు జరిగాయని పేర్ని నాని ఆరోపించారు. ప్రభుత్వం మొదట క్రీడా కోటాను 3 శాతానికి పెంచుతూ జీవో ఇచ్చిందని, ఆ తర్వాత 382 మంది ఎంపికయ్యారని చెప్పిందని.. కానీ ఇటీవలే ఆటల సంఖ్యను 29 నుంచి ఏకంగా 67 కి పెంచి, అందులో 'బ్రిడ్జ్' (పేకాట) ను కూడా చేర్చారని విమర్శించారు.ఎంపికైన అభ్యర్థుల జాబితాను గత 9 నెలలుగా ఎందుకు బహిరంగపరచడం లేదు? ఐఏఎస్ అధికారి సంతకం కూడా లేకుండా ఆ లిస్ట్‌ను ఎలా విడుదల చేశారు? ఇప్పుడు కార్డు గేమ్స్ (పేకాట) ఆడేవారిని ఎంపిక చేయలేదని ప్రభుత్వం ఎందుకు మాట మారుస్తోంది? అని ప్రశ్నించారు.డీఎస్సీ నియామకాల్లో జరిగిన భారీ అక్రమాలను కప్పిపుచ్చుకోవడానికే కూటమి ప్రభుత్వం ప్రయత్నిస్తోందని, ప్రతిపక్షాల విమర్శలను తిప్పికొట్టడానికి హోంమంత్రి అనితను ఒక కవచంలా వాడుకుంటోందని పేర్ని నాని మండిపడ్డారు. రాష్ట్రంలో మహిళలు, బాలికలపై జరుగుతున్న అరాచకాలపై నోరు మెదపని ప్రభుత్వం.. ప్రతిపక్షాలు డీఎస్సీ స్కామ్‌ను లేవనెత్తినప్పుడు మాత్రం హైపర్‌యాక్టివ్‌గా మారుతోందని ధ్వజమెత్తారు. డీఎస్సీ రిక్రూట్‌మెంట్‌లో జరిగిన 'పాపాలు' చంద్రబాబును, ఆయన మంత్రులను వదిలిపెట్టవని పేర్ని నాని హెచ్చరించారు.

# మళ్లీ డీలిమిటేషన్ బిల్లు

మొదటి పేజీ రువాయి

వర్గాలు వెల్లడించాయి.ఈ సంప్రదింపుల్లో భాగంగా కేంద్రం ఇప్పటికే తమిళనాడుకు చెందిన డీఎంకేతో పాటు పలు కీలక ప్రాంతీయ పార్టీలతో ప్రాథమిక చర్చలు జరిపినట్లు తెలుస్తోంది. ప్రస్తుతం దేశంలో ఉన్న లోక్‌సభ స్థానాల సంఖ్య 1971 జనాభా లెక్కల ఆధారంగానే చేసి ఉంది. ఆ గడువు ముగియనుండటంతో కొత్తగా పునర్విభజన చేపడితే జనాభా ఎక్కువగా ఉన్న ఉత్తరాది రాష్ట్రాలకు సీట్లు పెరిగి, జనాభాను నియంత్రించిన దక్షిణాది రాష్ట్రాలు రాజకీయంగా నష్టపోతాయనే తీవ్ర ఆందోళనలు ఉన్న విషయం తెలిసిందే. ఈ నేపథ్యంలోనే అందరికీ ఆమోదయోగ్యమైన ఫార్ములాను రూపొందించేందుకు కేంద్రం యత్నిస్తోందని సమాచారం.నిజానికి ఇటీవలే కేంద్ర ప్రభుత్వం నియోజకవర్గాల పునర్విభజన బిల్లును పార్లమెంటు ముందుకు తీసుకువచ్చింది. అయితే ఆ సమయంలో ప్రాంతీయ పార్టీల నుంచి, ముఖ్యంగా దక్షిణాది రాష్ట్రాల నుంచి తీవ్ర వ్యతిరేకత వ్యక్తమైంది. ఫలితంగా ప్రతిపక్ష పార్టీలన్నీ ఏకమై పార్లమెంటులో వ్యతిరేకంగా ఓటు వేయడంతో బిల్లు వీగిపోయింది. దీన్ని దృష్టిలో పెట్టుకునే.. ఈసారి బిల్లును నేరుగా సభలో పెట్టకుండా, ముందుగానే విస్తృత అవగాహన కుదిరిన తర్వాతే తదుపరి అడుగు వేయాలని కేంద్రం భావిస్తోందని ప్రభుత్వ వర్గాల ద్వారా తెలుస్తోంది.

# రూపాయి కూడా తేలేదు

మొదటి పేజీ రువాయి

కేంద్ర మంత్రులు కిషన్ రెడ్డి, బండి సంజయ్‌లతో పాటు బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్‌పై స్టేషన్ ఘన్‌పూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు. తన క్యాంప్ ఆఫీస్‌లో నిర్వహించిన ప్రెస్‌మీట్‌లో మాట్లాడిన ఆయన.. కేంద్ర మంత్రులు ఇద్దరూ తెలంగాణ అభివృద్ధికి ఒక్క రూపాయి కూడా అదనంగా తీసుకురాలేదని, వారి వల్ల రాష్ట్రానికి ఎలాంటి ఉపయోగం లేదంటూ ఘాటు వ్యాఖ్యలు చేశారు.ఉమ్మడి వరంగల్ జిల్లా ప్రజల దశాబ్దాల కల అయిన 'కాజీపేట రైల్వే డివిజన్'ను తక్షణమే ఏర్పాటు చేయాలని శ్రీహరి కేంద్ర ప్రభుత్వాన్ని గట్టిగా డిమాండ్ చేశారు. ఈ డివిజన్ ఏర్పాటు ద్వారా ఈ ప్రాంతంలో పారిశ్రామిక వృద్ధి పెరగడమే కాకుండా, స్థానిక యువతకు పెద్ద ఎత్తున ఉపాధి అవకాశాలు లభిస్తాయని ఆయన స్పష్టం చేశారు. గత 12 ఏళ్లుగా బీజేపీ నేతృత్వంలోని కేంద్ర ప్రభుత్వం తెలంగాణను ఉద్దేశపూర్వకంగానే నిర్లక్ష్యం చేస్తోందని.. అసలు ప్రధాని మోదీకి, బీజేపీకి తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు ఇష్టం లేదని ఆరోపించారు. కేంద్ర మంత్రులు కేవలం రేవంత్ రెడ్డి ప్రభుత్వంపై విమర్శలు చేయడమే పనిగా పెట్టుకున్నారని, బండి సంజయ్ చెబుతున్న రూ.13 లక్షల కోట్ల నిధుల్లో రాష్ట్రానికి వచ్చిన ప్రాజెక్టులు ఏవో శ్వేతపత్రం విడుదల చేయాలని సవాల్ విసిరారు.ఇదే సమావేశంలో బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ తీరును కూడా శ్రీహరి తప్పుపట్టారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిపై కేటీఆర్ వాడుతున్న భాష ఏమాత్రం సమర్థనీయం కాదన్నారు. "ప్రజల చేత ఎన్నికైన ఒక ముఖ్యమంత్రిని 'తెలంగాణ ద్రోహి' అని పిలవడం కేటీఆర్ అహంకారానికి నిదర్శనం. అధికారం కోల్పోవడంతోనే ఆయన ఇలా మాట్లాడుతున్నారు. ఆయనకు నాయకత్వ లక్షణాలు లేవనే విషయాన్ని స్వయంగా ఆయన సోదరే (కవిత) గతంలో చెప్పిన విషయాన్ని గుర్తుంచుకోవాలి" అని వ్యాఖ్యానించారు. కేటీఆర్ తన రాజకీయ శైలిని, భాషను మార్చుకోకపోతే ప్రజలే బుద్ధి చెబుతారని హెచ్చరించారు.

# నేటి నుంచి భూముల ధరల పెంపు: మంత్రి పొంగులేటి

మొదటి పేజీ రువాయి

హైదరాబాద్, జూన్04: మార్కెట్ వ్యాల్యూ ప్రకారం భూముల ధరలు నేటి నుంచి పెరుగుతాయని తెలంగాణ రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి వెల్లడించారు. భూముల ధరలు ఏరియాను బట్టి 50 నుంచి100 శాతం పెరుగుతాయని తెలిపారు. ప్రైమ్ ఏరియాలో 100 శాతం పెరుగుతాయన్నారు. గురువారం హైదరాబాద్‌లోని సచివాలయంలో మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి విలేకర్లతో మాట్లాడారు. భూముల వ్యాల్యూ పెరగటంతో రాష్ట్ర ప్రభుత్వానికి రూ.1200 నుంచి రూ.1400 కోట్ల మేర ఆదాయం వస్తుందని చెప్పారు. హయ్యర్ సైడ్ ఏరియాలు శేరిలింగంపల్లి, రాజేందర్ నగర్, ఖాజాగూడ ప్రాంతాల్లో రిజిస్ట్రేషన్ ఛార్జీలు పెరగవన్నారు. ఆయా ప్రాంతాల్లో ఛార్జీలు పెంచే ఆలోచన ప్రభుత్వానికి లేదని తెలిపారు.ఇక నుంచి సబ్ రిజిస్టర్లకు ఫుల్ పవర్స్ కట్ అని.. వారికి మినిమమ్ పవర్స్ మాత్రమే ఉంటాయని మంత్రి పొంగులేటి వివరించారు. భూ సేకరణ సమయంలో ప్రభుత్వానికి కొంత నష్టం జరిగిందన్నారు. కానీ రైతులకు మాత్రం లాభం జరుగుతుందన్నారు. ఇన్నర్ సైడ్ ఎకరం కనీసం రూ.15 లక్షలు ఉందని చెప్పారు. లోయర్ సైడ్ ఏమైనా పొరపాటు జరిగితే మార్పులు చేర్పులు ఉంటాయని చెప్పారు. హయ్యర్ సైడ్ మాత్రం మార్పులు ఉండవన్నారు. సమస్యలు ఉంటే.. పబ్లిక్ కోసం హెల్ప్ డెస్క్ ఫోన్ నెంబర్ ఏర్పాటు చేస్తామని ప్రకటించారు. త్వరలో తహసీల్దార్ల బదిలీలు ఉంటాయని చెప్పారు.ఫ్యూచర్ సిటీని రద్దు చేసే అవకాశమే లేదని స్పష్టం చేశారు. రెవెన్యూ విషయంలో.. తెలంగాణను మిగతా రాష్ట్రాలు మోడల్‌గా తీసుకుంటున్నాయని గుర్తు చేశారు. ఏడాదిన్నరలో 90 శాతం గ్రామాల సర్వే పూర్తవుతుందని ధీమా వ్యక్తం చేశారు. రెవెన్యూలో అవినీతి లేకుండా చర్యలు చేపట్టామని పేర్కొన్నారు. ఆ క్రమంలోనే అవినీతి నిరోధక శాఖ (ఏసీబీ) ట్రాప్‌లు అధికంగా జరుగుతున్నాయని స్పష్టం చేశారు.తాను వచ్చాక ఏసీబీ ట్రాప్ ఆయిన ఫైల్స్ అన్ని క్లియర్ చేశానని తెలిపారు. గత ప్రభుత్వంలో మూడేళ్ల రెవెన్యూ ఫైల్స్ పెండింగ్‌లో ఉన్నాయని గుర్తు చేశారు. కానీ తాను వచ్చిన మూడు నెలల్లోనే 3,500 రెవెన్యూ ఫైల్స్ క్లియర్ చేశానని వివరించారు. అసెంబ్లీలో పెండింగ్‌లో ఉన్న 10 ఏళ్ల ఫైల్స్ ఆరు నెలల్లోనే క్లియర్ చేసినట్లు చెప్పారు. తనకు ఏ శాఖ కేటాయించినా.. కళ్లు మూసికొని పని చేస్తానని పేర్కొన్నారు.ప్రజలకు, ప్రభుత్వానికి మంచి జరిగే ఏ పని చేయడానికైన తాను భయపడనని మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి కుండబద్దలు కొట్టారు. ఇప్పటి వరకు ఇందిరమ్మ ఇండ్లకు రూ. 7 వేల కోట్లు చెలించామని చెప్పారు. రాష్ట్రంలో పాడి ప్రోక్యూర్‌మెంట్ 90 శాతం పూర్తయిందన్నారు. అసైన్డ్ భూములకు పాలసీ తీసుక వస్తామని స్పష్టం చేశారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వంలో అసైన్డ్ భూములకు రిజిస్ట్రేషన్లు జరిగినవని పేర్కొన్నారు. తమ ప్రభుత్వం వాటిని నిషేధిత జాబితా (ప్రొహిబిటెడ్ లిస్ట్)లో చేర్చిందని మంత్రి పొంగులేటి వివరించారు.



# మూడు కేంద్రాల్లో పూర్తి ధాన్యం కొనుగోలు....

**మరో ఆరు కేంద్రాలు మూడు రోజుల్లో**
**ఖాళీ అయ్యే అవకాశం....**
**తహసిల్దార్ వల్లపు ప్రదీప్**



**హైదరాబాద్ పల్స్ న్యూస్, జూన్ 04, యాదాద్రి భువనగిరి జిల్లా ప్రతినిధి :** రాజపేట మండలంలోని 20 ధాన్యం కొనుగోలు కేంద్రాలలో సేకరణ వేగవంతం కావడంతో మూడు కేంద్రాలలో నూరు శాతం ధాన్యం కొనుగోలు కాగా మరో ఆరు కేంద్రాలలో మూడు రోజుల్లో పూర్తి ధాన్యం కొనుగోలు కానుంది. ప్రభుత్వ విప్, ఆలేరు ఎమ్మెల్యే ప్రత్యేక శ్రద్ధతోపాటు తహసిల్దార్ వల్లపు ప్రదీప్ కృషి కి రేణికుంట పిఎసిఎస్ సీఈవో సిలివేరు శేఖర్ గౌడ్ ప్రత్యేక సహకారం అందించడంతో రైతుల నుండి ధాన్యం కొనుగోలు మరింత వేగం పుంజుకుంది. సమభవన సంఘాల ఆధ్వర్యంలో ఆరు కొనుగోలు కేంద్రాలు కొనసాగుతుండగా ఇప్పటివరకు ఒక లక్ష పదివేల బస్తాల ధాన్యం సేకరించగా మరో 20 వేల బస్తాల ధాన్యం కొనుగోలు చేయాల్సి ఉంది. రఘునాథపురం, బసంతాపురం గ్రామాలలోని మహిళా ధాన్యం కొనుగోలు కేంద్రాలు మూడు రోజుల్లో పూర్తి ధాన్యం సేకరణ కానుంది. అదేవిధంగా పిఎసిఎస్ ద్వారా కొనసాగుతున్న 14 ఐకెపి కొనుగోలు కేంద్రాలలో ఇప్పటివరకు పుట్టగూడెం, మొల్లగూడం, కాల్వపల్లి గ్రామాలలోని పూర్తి ధాన్యం కొనుగోలు రైతుల నుండి జరగగా మరో నాలుగు గ్రామాలు చల్లూరు, పాముకుంట, లక్ష్మక్క పల్లి, సోమవారం గ్రామాలలోని ధాన్యం కొనుగోలు మూడు రోజుల్లో పూర్తికానుంది. పిఎసిఎస్ ద్వారా ఇప్పటివరకు 3 లక్షల బస్తాల ధాన్యం కొనుగోలు కాగా మరో 25 వేల బస్తాల ధాన్యాన్ని రైతుల నుండి కొనుగోలు చేయాల్సి ఉంది. ధాన్యం కొనుగోలుకు అవసరమైన నిల్వ గోదాము హమాలీ సమస్య లారీల విషయాలలో తహసిల్దార్ ప్రదీప్ ఎప్పటికప్పుడు పర్యవేక్షణ చేస్తూ సమస్య ఏర్పడిన చోట పరిష్కారం చేస్తూ రైతులకు బాసటగా నిలుస్తున్నారు.

# నిరుపయోగంగా ఆక్సిజన్ ప్లాంట్....
# ఖేడ్ ప్రభుత్వ ఆసుపత్రిలో ప్రజల ప్రాణాలతో చెలగాటం.!





**హైదరాబాద్ పల్స్ న్యూస్, జూన్ 04, నారాయణ ఖేడ్ :** నారాయణఖేడ్ నియోజకవర్గంలోని అబ్బెంద గ్రామానికి చెందిన బేతయ్య అనారోగ్యంతో ఆసుపత్రిలో చేరిన విషయం తెలుసుకున్న బీఎస్పీ నారాయణఖేడ్ అధ్యక్షులు అనుముల తుకారాం ఆసుపత్రిని సందర్శించి రోగుల పరిస్థితిని పరిశీలించారు. ఈ సందర్భంగా ఆసుపత్రిలో నెలకొన్న దారుణ పరిస్థితులు వెలుగులోకి వచ్చాయి. కోట్ల రూపాయల ప్రజాధనంతో నిర్మించిన ఆక్సిజన్ ప్లాంట్ ఆసుపత్రి ప్రాంగణంలో ఉన్నప్పటికీ దానిని వినియోగంలోకి తీసుకురాకపోవడం తీవ్ర నిర్లక్ష్యానికి నిదర్శనమని అనుముల తుకారాం మండిపడ్డారు. ఒకవైపు ఆక్సిజన్ అందుబాటులో లేక సరైన డాక్టర్లు లేక రోగులను సంగారెడ్డి వంటి దూర ప్రాంతాలకు తరలిస్తుండగా, ఎంతోమంది ప్రాణాలు కోల్పోతున్నారు. కార్పొరేట్ స్థాయి వైద్యం ప్రభుత్వ ఆసుపత్రిలో ప్రజలకు అందేల కృషి చేయాలని మరోవైపు కోట్ల రూపాయలతో నిర్మించిన ప్లాంట్ మూలన పడేయడం ప్రజల ప్రాణాలతో చెలగాటమాడటమేనని విమర్శించారు. వాటర్ ఫిల్టర్ క్యాన్లు అందుబాటులో లేకపోవడం, వార్డుల్లో ఫ్యాన్లు సరిగా పనిచేయకపోవడం వంటి సమస్యలు ఆసుపత్రి దుస్థితిని స్పష్టంగా చూపిస్తున్నాయని అన్నారు. ప్రజల ప్రాణాలకు విలువ ఇవ్వని అధికారులపై వెంటనే చర్యలు తీసుకొని, ఆక్సిజన్ ప్లాంట్‌ను తక్షణమే వినియోగంలోకి తీసుకురావాలి. డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో నారాయణఖేడ్ కాశయ్య సిద్ధూ రాజు తదితరులు పాల్గొన్నారు.



# ప్రజాపాలన 99 రోజుల కార్యాచరణతో
# వార్డుల అభివృద్ధికి బాటలు.....

**ప్రజాపాలన ముగింపు వార్డు సభలలో పాల్గొన్న మున్సిపల్ చైర్‌పర్సన్ శ్రీవాణి రవికుమార్**



**హైదరాబాద్ పల్స్ న్యూస్, జూన్ 04, యాదాద్రి భువనగిరి జిల్లా ప్రతినిధి :** ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యాచరణ ముగింపు కార్యక్రమంలో భాగంగా భువనగిరి మున్సిపాలిటీ వార్డు నం.12, 13లలో గురువారం వార్డు సభలు ఘనంగా జరిగాయి. మున్సిపల్ చైర్‌పర్సన్ శ్రీమతి తంగళ్లపల్లి శ్రీవాణి రవికుమార్ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. కమిషనర్ కే.చంద్ర ప్రకాష్ రెడ్డి ఆధ్వర్యంలో,(12, 13 )వార్డు కౌన్సిలర్లు శ్రీమతి తోటకూర విజయలక్ష్మి వెంకటేష్, శ్రీమతి గుర్రాల సంతోష శ్రీనివాస్ ల అధ్యక్షతన సభలు నిర్వహించారు. ఈ సందర్భంగా చైర్‌పర్సన్ తంగళ్లపల్లి శ్రీవాణి రవికుమార్ మాట్లాడుతూ.... "రాష్ట్ర ముఖ్యమంత్రి అనుముల రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలో రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన అభయ హస్తం 6 గ్యారంటీలను 99 రోజుల్లో గడప గడపకు చేర్చే బాధ్యత తీసుకున్నాం. అర్హులైన ప్రతి పేద కుటుంబానికి న్యాయం జరుగుతుంది. అర్హులైన వారికి ఇందిరమ్మ ఇండ్లు కేటాయించడం జరిగింది. రాని వారికి రెండో విడతలో మంజూరు చేయడం జరుగుతుంది అని పేర్కొన్నారు. 12, 13 వార్డుల్లో తాగునీరు, డ్రైనేజీ, రోడ్ల సమస్యలను ప్రాధాన్యతగా పరిష్కరిస్తామని, ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి సహకారం పట్టణ అభివృద్ధికి ఎంతగానో ఉపయోగపడుతోందని తెలిపారు. అంతేకాకుండా, సాలిడ్ వెస్ట్ మేనేజిమెంట్ రూల్స్-2026, జల్ సంచయ్ పథకం, వర్షాకాల సంసిద్ధత, పారిశుద్ధ్యం, వీధి దీపాలు, పర్యావరణ పరిరక్షణ వంటి అంశాలపై ప్రజలకు అవగాహన కల్పించారు. దరఖాస్తులను పారదర్శకంగా పరిశీలించి అర్హుల జాబితాను వార్డులోనే ప్రదర్శిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో, వార్డు అధికారులు, మున్సిపల్ సిబ్బంది, స్థానిక నాయకులు, 12, 13వ వార్డు ప్రజలు, మహిళలు, మహిళా సంఘాల సభ్యులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.



# ఆర్‌టిఐ జిల్లా మానిటరింగ్ కమిటీ
# ఏర్పాటు చెయ్యాలని జిల్లా కలెక్టర్ కు వినతి

**సమాచార హక్కు రక్షణ చట్టం రాష్ట్ర ఉపాధ్యక్షులు డా, కొండగుర్ల కమలాకర్**



**హైదరాబాద్ పల్స్ న్యూస్, జూన్ 04 :** కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లా కేంద్రంలోనీ జిల్లా పాలనాధికారి కార్యాలయంలో సమాచార హక్కు రక్షణ చట్టం--2005 సొసైటీ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో జిల్లా కలెక్టర్ హరిత ని మర్యాదపూర్వకంగా కలిసి సమాచార హక్కు చట్టం బలోపేతం కొరకు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా తెలంగాణ రాష్ట్ర ఉపాధ్యక్షులు డా,, కొండగుర్ల కమలాకర్ మాట్లాడుతూ సమాచార హక్కు చట్టం జిల్లా మానిటరింగ్ కమిటీని ఏర్పాటు చేయాలని, ప్రతి ప్రభుత్వ కార్యాలయంలో (గ్రామపంచాయతీ స్థాయి వరకు) సమాచార బోర్డులు పూర్తిస్థాయిలో ఏర్పాటు చేయాలని కోరారు. అలాగే సమాచార హక్కు చట్టం సెక్షన్ 4(1)(బి) ప్రకారం స్వచ్ఛందంగా వెల్లడించాల్సిన సమాచారాన్ని ప్రజలకు అందుబాటులో ఉంచాలని, సెక్షన్ 26 ప్రకారం ప్రజలకు శాఖాపరమైన అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని కోరారు. ముఖ్యంగా సమాచార హక్కు చట్టం దరఖాస్తుదారులు, కార్యకర్తల రక్షణకు సంబంధించిన మెమో నం. 33086ను సమర్థవంతంగా అమలు చేయాలని విన్నవించారు. దరఖాస్తుదారుల వివరాలు బహిర్గతం కాకుండా చూడాలని, వారికి చట్టప్రకారం గడువులోపు సమాచారం అందించే విధంగా చర్యలు తీసుకోవాలని కోరారు. ప్రభుత్వ శాఖల ఆధ్వర్యంలో జిల్లా, డివిజన్, మండల స్థాయిల్లో నిర్వహించే ఆర్‌టిఐ కార్యక్రమాల్లో సొసైటీ సభ్యులను భాగస్వామ్యం చేయాలని కూడా విజ్ఞప్తి చేశారు. సమాచార హక్కు రక్షణ చట్టం సొసైటీ ప్రభుత్వ అధికారులతో సమన్వయంతో నిరంతరం ఆర్‌టిఐ చట్టం అమలుకు కృషి చేస్తుందని తెలిపారు. తమ సొసైటీ ఆధ్వర్యంలో ప్రజలకు సమాచార హక్కు చట్టంపై, భారత రాజ్యాంగ పీఠిక, సైబర్ నేరాలు, మాదకద్రవ్యాల నివారణ, రోడ్ సేఫ్టీ, ప్లాస్టిక్ నివారణ పర్యావరణ పరి రక్షణ, అడవుల సంరక్షణ పై అవగాహన కార్యక్రమం చేపడుతున్నట్లు, ఇట్టి కార్యక్రమాలకు సంబంధించిన కరపత్రాలను సభ్యులు కలెక్టర్ కి అందజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు వంగరి ప్రవీణ్, జిల్లా సలహాదారులు రామ్టెంకి కృష్ణ, జిల్లా కోశాధికారి గజ్జల తిరుపతి, జిల్లా మీడియా కన్వీనర్ తిరుపతి, ఆసిఫాబాద్ డివిజన్ అధ్యక్షులు రవిదాస్, కాగజ్నగర్ డివిజన్ అధ్యక్షులు మాదాసు నాగేష్, జిల్లా కమిటీ సభ్యులు కుమ్మరి లింగయ్య, కాగజ్నగర్ మండల అధ్యక్షులు కడారి శ్రీనివాస్, పెంచికల్పేట్ మండల అధ్యక్షులు వీరాచారి, ఆసిఫాబాద్ మండల అధ్యక్షులు జాడి బాపురావు, వాంకిడి మండల అధ్యక్షులు దుర్గం భీమ్రావు, తీర్యానీ మండల అధ్యక్షులు నైతం కిరణ్, కౌటల మండల అధ్యక్షులు హార్థిక్, సభ్యులు దామోదర్, సురేష్, సంతోష్, గగన్ రాయ్ తదితరులు పాల్గొన్నారు.

# రఘునాథపురంలో ఇంటింటికి
# బడిబాట కార్యక్రమం

**జిల్లా ర్యాంకులు పొందిన పాఠశాలలో విద్యార్థులను చేర్పించాలి**

**సర్పంచ్ పల్లె సంతోష్ గౌడ్, ఎంఈఓ చందా రమేష్**







**హైదరాబాద్ పల్స్ న్యూస్, జూన్ 04, యాదాద్రి భువనగిరి జిల్లా ప్రతినిధి :** రాష్ట్రస్థాయిలో ప్రత్యేక గుర్తింపు పొంది జిల్లా స్థాయి రికార్డుల పరంపర కొనసాగిస్తున్న రాజపేట మండలం రఘునాథపురం సంగిశెట్టి నరసయ్య మెమోరియల్ స్కూల్ పాఠశాలలోనే విద్యార్థులను చేర్పించి బంగారు భవిష్యత్తుకు బాటలు వేసుకోవాలని రఘునాథపురం గ్రామ సర్పంచ్ పల్లె సంతోష్ గౌడ్, ఎంఈఓ చందా రమేష్ లు కోరారు. గురువారం బడిబాట కార్యక్రమంలో భాగంగా గ్రామంలో ఇంటింటా తిరుగుతూ రఘునాథపురం ఉన్నత పాఠశాలలో విద్యార్థులను చేర్పించాలని కోరుతూ సాధించిన విజయాలను ర్యాంకులను వివరించారు. ప్రభుత్వం అందిస్తున్న సదుపాయాలను వివరించారు. ప్రైవేటు పాఠశాలల్లో విద్యార్థులను చేర్పించి మోసపోవద్దని కోరారు.


# ప్రతి ఒక్కరి సహకారంతో
# గ్రామ అభివృద్ధి సాధ్యం....

**సర్పంచ్ భూక్య సంతోష్ నాయక్**



**హైదరాబాద్ పల్స్ న్యూస్, జూన్ 04, యాదాద్రి భువనగిరి జిల్లా ప్రతినిధి :** తుర్కపల్లి మండలం జెతురం తండ గ్రామపంచాయతీలో 99 రోజులు ప్రగతి ప్రణాళికలో భాగంగా గురువారం రోజు గ్రామ సభ నిర్వహించడం జరిగింది, ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా తుర్కపల్లి మండల ఎంపీడీఓ, ఎంపీఓ, మండల ఏపీఓ, మహిళా సంఘం సిబ్బంది, ఇరిగేషన్ ఏఈ, వాటర్ ఏఈ, తదితరులు పాల్గొన్నారు, ప్రభుత్వ నిర్వహిస్తున్న 99 రోజుల ప్రణాళికలో భాగంగా పారిశుధ్యం నీటి సరఫరా తడిచెత్త, పొడి చెత్త, సీజనల్ వ్యాధుల పట్ల ఏ విధంగా ఉండాలి గ్రామ అభివృద్ధి గురించి గ్రామ ప్రజల యొక్క ఆరోగ్యం పట్ల తీసుకోవాల్సిన జాగ్రత్తలు, పారిశుధ్యం పై పూర్తి అవగాహన కల్పించడం జరిగింది, ఈ సందర్భంగా సర్పంచ్ సంతోష్ నాయక్ మాట్లాడుతూ... ప్రతి ఒక్కరూ గ్రామ అభివృద్ధికి సహకరించాలని అధికారులను కోరారు, ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ సక్కుబాయి, వార్డు సభ్యులు బద్రునాయక్, బద్రిబాయి, విజయబాయి, మంజుల భాయ్, అంగన్వాడి మరియు ఆశ వర్కర్స్, యువకులు ప్రజాప్రతినిధులు గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు

# జర్నలిస్టుల పిల్లలకు ప్రైవేట్ పాఠశాలల్లో ఉచిత విద్యకు సంభందించి ఆదేశాలు ఇవ్వాలని అడిషనల్ కలెక్టర్, డీఈఓ కి వినతి



**హైదరాబాద్ పల్స్ న్యూస్, జూన్ 04, శేరిలింగంపల్లి :** జర్నలిస్టుల పిల్లలకు ప్రయివేటు పాఠశాలల్లో ఉచిత విద్యకు సంభందించి ఆదేశాలు ఇవ్వాలని టీయూడబ్ల్యూజే జిల్లా అధ్యక్షులు ఎండీ సలీమ్ పాషా నెత్రుత్వంలోని బృందం జిల్లా అడిషనల్ కలెక్టర్ చంద్రారెడ్డి, డీఈఓ వెంకటేశ్వర్లు లను కోరింది. ఈ మేరకు గురువారం నాడు రంగారెడ్డి జిల్లా లోని కలెక్టర్ కార్యాలయంలో వినతిపత్రం సమర్పించారు. మన జిల్లాలోని వివిధ ఏలక్ట్రానిక్, ప్రింట్ మీడియా లో పనిచేస్తున్న జర్నలిస్టులకు ప్రయివేటు పాఠశాలలో పిల్లల చదువులకు ఫీజులు భారంగా మారాయాని, జర్నలిస్టుల స్థితిగతులను దృష్టిలో పెట్టుకొని పిల్లలకు ఉచితంగా విధ్యను అందించేలా ఉత్తర్వులు ఇవ్వగలరని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షులు పాండు యాదవ్, కోశాధికారి శశిపాల్ రెడ్డి, కార్యదర్శి రమేష్, జిల్లా కార్యవర్గ సభ్యులు రాజ్ కుమార్, ఇలియాజ్, ఇబ్రహీంపట్నం నియోజకవర్గ జర్నలిస్ట్ నేతలు బాలు,భాస్కర్, శ్రీనివాస్, భార్గవ్,మహేందర్,చాట్ల సురేందర్, గిరి, షాద్ నగర్ నియోజకవర్గ అధ్యక్షులు ఫణింద్ర, శేరిలింగంపల్లి నేతలు నరేష్, మహేందర్, యాసీన్, బస్వారాజ్ తదితరులు పాల్గొన్నారు.



# గోదావరి ముంపు ప్రాంత ప్రజలకు న్యాయం చేయాలని ఎమ్మెల్యేకు పోతిరెడ్డి వినతి



**హైదరాబాద్ పల్స్ న్యూస్, జూన్ 04, భద్రాద్రి జిల్లా ప్రతినిధి :** పోలవరం బ్యాక్ వాటర్ కారణంగా బూర్గంపహాడ్ పరిసర ప్రాంత ప్రజలకు రైతంగానికి తీవ్ర నష్టం వాటిల్లుతొందని పోతిరెడ్డి వెంకటేశ్వర్ రెడ్డి మాజీ ఉపసర్పంచ్ లక్ష్మీపురం స్థానిక ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా పోతిరెడ్డి వెంకటేశ్వర్ రెడ్డి మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం పోలవరం ప్రాజెక్టు ఎత్తు పై స్పష్టమైన అవగాహన లేకపోవడంతో పినపాక నియోజకవర్గం లోని బూర్గంపాడు, అశ్వాపురం మండలలోని కొన్ని గ్రామాలు జలదిరిగ్బంధంలో చిక్కుకుంటున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. ఆంధ్రప్రదేశ్ పోలవరం నిర్వాసిత బాధితులకు ఏ విధమైన నష్ట పరిహారం ప్రభుత్వం చెల్లిస్తుందో, తెలంగాణలోని పోలవరం నిర్వసితా బాధితులకు కూడా అదే నష్టపహారాన్ని ఇవ్వాలని కోరారు. సానుకూలంగా స్పందించిన ఎమ్మెల్యే సి డబ్ల్యూ సి అధికారులకు వినతి పత్రాన్ని అందజేసి స్పష్టమైన నివేదికను కేంద్ర ప్రభుత్వానికి సమర్పించాలని కోరినట్లు తెలిపారు.

# చింతకుంటలో ప్రత్యేక గ్రామసభ



**హైదరాబాద్ పల్స్ న్యూస్, జూన్ 04, కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లా ప్రతినిధి:**
సిర్పూర్ (టి) మండలం చింతకుంట గ్రామపంచాయతీలో గురువారం ప్రత్యేక గ్రామసభ నిర్వహించారు. సర్పంచ్ ఆజ్మేర ఛత్రు నాయక్ అధ్యక్షతన జరిగిన సభలో డీఎల్‌పీఓ హరిప్రసాద్, ఎంపీడీవో సత్యనారాయణతో పాటు వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు. గ్రామంలోని సమస్యలను అధికారుల దృష్టికి తీసుకెళ్లిన సర్పంచ్, ప్రజాప్రతినిధులు--అధికారులు సమన్వయంతో పనిచేసి సమస్యల పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని కోరారు. గ్రామాభివృద్ధి, ప్రజా సమస్యల పరిష్కారంపై అధికారులు స్పందించి తగిన చర్యలు చేపడతామని హామీ ఇచ్చారు. కార్యక్రమంలో వార్డు సభ్యులు, అంగన్‌వాడీ సిబ్బంది, గ్రామస్థులు పాల్గొన్నారు.

# సైబర్ నేరాలపై ప్రజలు జాగ్రత్తగా ఉండాలి

**అడిషనల్ కలెక్టర్ యువరాజ్ మర్మాట్**




**హైదరాబాద్ పల్స్ న్యూస్ జూన్ 04, కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లా ప్రతినిధి:**
కొమరం భీం ఆసిఫాబాద్ జిల్లా కలెక్టర్ కార్యాలయంలో సమాచార హక్కు రక్షణ చట్టం 2005 సొసైటీ ఆధ్వర్యంలో రూపొందించిన సైబర్ నేరాల నివారణ, మాదకద్రవ్యాల నివారణ, రోడ్ సేఫ్టీ నియమాలు, భారత రాజ్యాంగ పీఠిక, ప్లాస్టిక్ నివారణ, అడవుల సంరక్షణ, సమాచార హక్కు చట్టంపై అవగాహన కరపత్రాలను విడుదల చేశారు. సొసైటీ ఆధ్వర్యంలో అవగాహన కార్యక్రమాలు చేపట్టడం అభినందనీయమన్నారు. ప్రజలు సైబర్ మోసాల పట్ల జాగ్రత్తగా ఉండాలని వ్యక్తిగత సమాచారం ఎవరికి తెలుపవద్దన్నారు. యువత విద్యార్థులు మాధవత ద్రవ్యాలకు దూరంగా ఉండాలని ఉన్నతంగా చదువుకొని లక్ష్యాలను చేరుకోవాలని అన్నారు.ఈ కార్యక్రమంలో సమాచార హక్కు రక్షణ చట్టం 2005 సొసైటీ తెలంగాణ రాష్ట్ర ఉపాధ్యక్షులు డా,, కొండగుర్ల కమలాకర్ జిల్లా అధ్యక్షులు వంగరి ప్రవీణ్, జిల్లా సలహాదారులు రామ్టెంకి కృష్ణ, జిల్లా కోశాధికారి గజ్జల తిరుపతి, జిల్లా మీడియా కన్వీనర్ తిరుపతి, ఆసిఫాబాద్ డివిజన్ అధ్యక్షులు రవిదాస్, కాగజ్నగర్ డివిజన్ అధ్యక్షులు మాదాసు నాగేష్, జిల్లా కమిటీ సభ్యులు కుమ్మరి లింగయ్య, కాగజ్నగర్ మండల అధ్యక్షులు కడారి శ్రీనివాస్, పెంచికల్పేట్ మండల అధ్యక్షులు వీరాచారి, ఆసిఫాబాద్ మండల అధ్యక్షులు జాడి బాపురావు, వాంకిడి మండల అధ్యక్షులు దుర్గం భీమ్రావు, తీర్యానీ మండల అధ్యక్షులు నైతం కిరణ్, కౌటల మండల అధ్యక్షులు హార్థిక్, సభ్యులు దామోదర్, సురేష్, సంతోష్, గగన్ రాయ్ తదితరులు పాల్గొన్నారు.

# పట్టణ పరిశుభ్రతపై ప్రత్యేక దృష్టి సారించాలి : జిల్లా కలెక్టర్ కె.హరిత



**హైదరాబాద్ పల్స్ న్యూస్, జూన్ 04, కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లా ప్రతినిధి:**
కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లాలోని కాగజ్ నగర్ పురపాలికను పరిశుభ్రంగా ఉంచేలా మున్సిపల్ అధికారులు ప్రత్యేక దృష్టి సారించాలని జిల్లా కలెక్టర్ కె.హరిత అన్నారు. గురువారం జిల్లాలోని కాగజ్ నగర్ పట్టణంలోని రాజీవ్ గాంధీ చౌక్ తీరం రాజ్ టాకీస్ చౌరస్తా వరకు గల రహదారిని మున్సిపల్ అధికారులు, స్థానిక వార్డు కౌన్సిలర్లతో కలిసి సందర్శించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ పట్టణాన్ని పరిశుభ్రంగా ఉంచేలా అధికారులు చర్యలు తీసుకోవాలని, ప్రజలు స్వచ్ఛందంగా భాగస్వాములు కావాలని తెలిపారు. మున్సిపల్ అధికారులు ప్రతిరోజు మురుగు కాలువలు శుభ్రపరచాలని, ప్రతి రోజు తడి, పొడి చెత్తను సేకరించాలని తెలిపారు. పట్టణంలోని గురుకృప టిఫిన్ సెంటర్ నిర్వాహకులు నీటిని, వినియోగించిన ప్లేట్లను రోడ్డుపై పడవేసినందుకు టిఫిన్ సెంటర్ యజమానికి జరిమానా విధించాలని మున్సిపల్ కమిషనర్ బట్టు తిరుపతిని ఆదేశించారు. దుకాణాల యజమానులు ప్లాస్టిక్ కవర్లు, ప్లాస్టిక్ బాటిల్లను రోడ్డుపై పడవేయకుండా చెత్త కుండీలో వేయాలని, పట్టణాన్ని శుభ్రంగా ఉంచడంలో ప్రతి ఒక్కరు భాగస్వాములు కావాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ అధికారులు, వార్డు కౌన్సిలర్లు తదితరులు పాల్గొన్నారు.

# పంచాయితీ సమస్యలపై ఎమ్మెల్యే కి వినతిపత్రం అందజేసిన సర్పంచ్ తుర్రం శ్రీను



**హైదరాబాద్ పల్స్ న్యూస్, జూన్ 04, భద్రాద్రి జిల్లా ప్రతినిధి :**
పంచాయితీ అభివృద్ధి కోసం తపనతో గురువారం గండుగులపల్లి ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో జారే తో పలుసమస్యలపై మాట్లాడి వినతిపత్రం ఇవ్వడం ఎమ్మెల్యే సానుకూలంగా స్పందించి ప్రజాభివృద్ధి కి ఎల్లప్పుడూ తోడ్పాటు ఉంటుందని అన్నారు.

**సమస్యలతో కూడిన వినతిపత్రం**

1. ఇందిరమ్మ ఇల్లు అదనంగా మంజూరి చేయాలని (గతం లో డబుల్ బెడ్రూమ్ రాలేదు) 2. పుట్టతోగు తుమ్మలకుంట గ్రామాలకు అంగన్వాడి బిల్డింగులు మంజూరు. 3. తిమ్మంపేట కాలనీకి సైడ్ కాలువ మంజూరు కొరకు, 4. రాజీవ్ నగర్ కాలనీలో ఆర్ అండ్ బి రోడ్డు పక్కకు సైడ్ కాలువ మంజూరి కొరకు, 5. పుట్టతోగు తిమ్మంపేట కాలనీ, అనందపురం గ్రామాలకు సెంట్రల్ లైటింగ్ మంజూరి కొరకు, 6. అనందపురం స్కూలుకి ప్రహరీ మంజూరు కొరకు, 7. తిమ్మంపేట హెల్త్ సెంటర్ కి ప్రహరీ, వాటర్, కరెంట్ లైన్ మంజూరి కొరకు 8. అన్ని గ్రామాలకు కల్వర్టుల మంజూరు కొరకు, 9. అన్ని గ్రామాలకు సిసి రోడ్ల మంజూరి కొరకు, 10. గ్రామపంచాయతీ ఆఫీస్ లో బోరు, మోటార్ మంజూరు కొరకు వినతిపత్రం సమర్పించారు.

# విద్యా వికాసానికి బాటలు వేస్తున్న బడిబాట కార్యక్రమం

**బడిబాటలో పాల్గొన్న సర్పంచ్ కళావతి జగదీష్**



**హైదరాబాద్ పల్స్, జూన్ 04 మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి:**
డోర్నకల్ మండలం ములకలపల్లి గ్రామంలో గురువారం ప్రొఫెసర్ జయశంకర్ బడిబాట కార్యక్రమాన్ని నిర్వహించారు. గ్రామంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాల, అంగన్‌వాడీ కేంద్రంలో చేపట్టిన ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ కళావతి జగదీష్ పాల్గొని విద్యార్థులు, తల్లిదండ్రులు, ఉపాధ్యాయులతో కలిసి విద్యా చైతన్య కార్యక్రమాన్ని ముందుకు తీసుకెళ్లారు. ఈ సందర్భంగా ప్రభుత్వ పాఠశాలల్లో అందుతున్న విద్యా సదుపాయాలు, విద్యార్థుల కోసం అమలవుతున్న సంక్షేమ కార్యక్రమాల గురించి అవగాహన కల్పించారు. ప్రతి చిన్నారి విద్యను అభ్యసించేలా తల్లిదండ్రులు ప్రత్యేక శ్రద్ధ చూపాలని సూచించారు. గ్రామాభివృద్ధికి విద్యే ప్రధాన ఆయుధమని, ప్రభుత్వ పాఠశాలలను మరింత బలోపేతం చేయడంలో అందరూ భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. విద్యార్థుల హాజరు పెంపు, నమోదు ప్రక్రియ విస్తరణ, నాణ్యమైన విద్య అందించడమే బడిబాట కార్యక్రమం ముఖ్య ఉద్దేశమని ఉపాధ్యాయులు వివరించారు. విద్యార్థులు ఉన్నత లక్ష్యాలను నిర్దేశించుకుని క్రమశిక్షణతో చదివి గ్రామానికి మంచి పేరు తీసుకురావాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు, అంగన్‌వాడీ సిబ్బంది, గ్రామ ప్రజాప్రతినిధులు, తల్లిదండ్రులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# ఇళ్లు దగ్ధమై నిరాశ్రయులైన కుటుంబాలకు తక్షణ సహాయం చేసిన ఎమ్మెల్యే



**హైదరాబాద్ పల్స్ న్యూస్, జూన్ 04, కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లా ప్రతినిధి:**
కొమురం భీమ్ ఆసిఫాబాద్ జిల్లా కేంద్రంలోని దాస్నాపూర్ లో నిన్న రాత్రి షార్ట్ సర్క్యూట్ తో రెండు ఇళ్ళు దగ్ధం కావడంతో వారి కుటుంబాన్ని పరామర్శించి వెంటనే తక్షణ సహాయం కింద వారికి సరుకులు, బట్టలు, ఆర్థిక సహాయం 20000 రూపాయలు అందించిన ఆసిఫాబాద్ నియోజకవర్గ శాసన సభ్యులు కోవ లక్ష్మీ ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ వారి కుటుంబనికి భరోసాను అందించారు ప్రభుత్వం తరుపున వచ్చే సాయహసహకారాల గురించి అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ మెంగ్రే ఆకాష్ వైస్ చైర్మన్ అహ్మద్, సింగిల్ విండో చైర్మన్ అలీ భాయ్ మున్సిపల్ కౌన్సిలర్ లు సలాం, బాలక్రిష్ణ , బి ఆర్ ఎస్ పార్టీ నాయకురాలు మార్సుకోల సరస్వతి, అధ్యక్షుడు జబోరే రవీందర్, టౌన్ అధ్యక్షుడు అహ్మద్ బిన్ అబ్దుల్లా, దూడల అశోక్, సాయి శ్రవణ్ తదితరులు పాల్గొన్నారు.

# నేటి నుండి పదవ తరగతి అడ్వాన్స్ సప్లమెంటరీ పరీక్షలు



**హైదరాబాద్ పల్స్ న్యూస్, జూన్ 04 :**
కొమురం భీమ్ ఆసిఫాబాద్ జిల్లా పదవ తరగతి అడ్వాన్స్ సప్లమెంటరీ పరీక్షలు ఈనెల 5వ తారీకు నుండి 12వ తారీకు వరకు నిర్వహించనున్నట్లు కాగజ్ నగర్ మండల విద్యాధికారి వాసాల ప్రభాకర్ తెలిపారు. మండలంలోని జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాల, కాగజ్నగర్ పరీక్షా కేంద్రంను ఏర్పాటు చేసినట్లు, పరీక్షలు ఈ నెల 5 నుండి 12 వ తేదీ వరకు ఉదయం 9.30 గంటల నుండి మధ్యాహ్నం 12:30 గంటల వరకు పరీక్షలు నిర్వహించనున్నట్లు పరీక్ష కేంద్రశీ చీఫ్ సూపర్డెంట్ గా పాక శ్రీలత, డిపార్ట్మెంటల్ అధికారిగా తశీగల్లపల్లి రాకేష్ లను నియమించినట్లు తెలిపారు. పరీక్షా కేంద్రంలో అన్ని ఏర్పాట్లు పూర్తి చేసినట్లు విద్యార్థులు 8:30 గంటల నుండి పరీక్షా కేంద్రంలోకి అనుమతిస్తారని, విద్యార్థులు ఎలాంటి భయాందోళనలకు గురికాకుండా పరీక్షలు రాయాలని సూచించారు.

# బొడ్రాయి తండాలో గ్రామ సభ.. అభివృద్ధి పనులపై చర్చ



**హైదరాబాద్ పల్స్, జూన్ 04, మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి:**
డోర్నకల్ మండలం బొడ్రాయి తండా గ్రామంలో గురువారం గ్రామ సభ స్థానిక సర్పంచ్ తేజావత్ సంపూర్ణ అధ్యక్షతన నిర్వహించారు. ఈ గ్రామ సభలో ఉప సర్పంచ్ తేజావత్ జామ్లా నాయక్, వార్డు సభ్యులు, పాల్గొన్నారు. సభలో గ్రామంలోని తాగునీటి సమస్యలు, పారిశుద్ధ్య నిర్వహణ, వీధి దీపాల ఏర్పాటు, అంతర్గత రహదారుల అభివృద్ధి, సంక్షేమ పథకాల అమలు, గ్రామాభివృద్ధికి సంబంధించిన పలు అంశాలపై విస్తృతంగా చర్చించారు. గ్రామ ప్రజలు తమ సమస్యలను సభ దృష్టికి తీసుకురాగా, వాటి పరిష్కారానికి తగిన చర్యలు తీసుకుంటామని సర్పంచ్ తేజావత్ సంపూర్ణ తెలిపారు. అభివృద్ధి పనుల అమలులో ప్రజల సహకారం ఎంతో అవసరమని, గ్రామాన్ని ఆదర్శ గ్రామంగా తీర్చిదిద్దేందుకు ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని ఆమె పిలుపునిచ్చారు. ప్రభుత్వ సంక్షేమ పథకాలు అర్హులైన ప్రతి కుటుంబానికి చేరేలా కృషి చేస్తామని పేర్కొన్నారు. ఉప సర్పంచ్ తేజావత్ జామ్లా నాయక్ మాట్లాడుతూ గ్రామాభివృద్ధి కోసం ప్రజలు, ప్రజాప్రతినిధులు, అధికారులు సమన్వయంతో పనిచేయాలని సూచించారు. గ్రామ ప్రజల సమస్యలను ఎప్పటికప్పుడు గుర్తించి పరిష్కరించేందుకు ప్రత్యేక దృష్టి సారిస్తామని తెలిపారు. గ్రామ సభలో ప్రజలు పలు సూచనలు, అభిప్రాయాలను వెల్లడించగా, వాటిని పరిగణనలోకి తీసుకుని గ్రామాభివృద్ధికి అవసరమైన చర్యలు చేపట్టాలని నిర్ణయించారు. ఈ కార్యక్రమంలో కార్యదర్శి, వ్యవసాయ విస్తరణ అధికారులు, గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# అక్రమంగా మట్టి తరలిస్తే కఠిన చర్యలు తప్పవు : జిల్లా కలెక్టర్ హరిత....

**3 ట్రాక్టర్ల తనిఖీ, సరియైన పత్రాలు లేకపోవడంతో పోలీస్ స్టేషన్ కు తరలింపు.**




**హైదరాబాద్ పల్స్ న్యూస్, జూన్ 04, కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లా ప్రతినిధి:**
సరియైన అనుమతులు లేకుండా ఇసుక మట్టి తరలింపు చేస్తే కఠిన చర్యలు తీసుకుంటామని జిల్లా కలెక్టర్ కె హరిత అన్నారు. గురువారం కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లా కాగజ్నగర్ మండలం గన్నారం మాండవ, ఆరెగూడ మరియు అనుకొడ గ్రామాలలో గల చెరువులను సందర్శించి పరిశీలించారు.నజ్రుల్ నగర్ విలేజ్ నెం.12 గ్రామ పరిధిలో మట్టిని తరలిస్తున్న మూడు ట్రాక్టర్లను తనిఖీ చేశారు. తనిఖీలో సంబంధిత వ్యక్తుల వద్ద ఎలాంటి అనుమతులు లేదా సంబంధిత పత్రాలు లేవని గుర్తించడంతో ఆ ట్రాక్టర్లను స్వాధీనం చేసుకుని పోలీస్ స్టేషన్‌కు తరలించాలని రెవెన్యూ అధికారులను ఆదేశించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, ఎవరైనా అక్రమంగా మట్టి లేదా ఇసుకను తరలించినట్లయితే వారిపై చట్టపరమైన కఠిన చర్యలు తీసుకోబడతాయని హెచ్చరించారు. మట్టి లేదా ఇసుక రవాణా చేపట్టే ముందు సంబంధిత శాఖల నుండి అవసరమైన అనుమతులు పొందిన తరువాత మాత్రమే తరలించాలని అన్నారు.ఈ కార్యక్రమంలో కాగజ్‌నగర్ మండల తహసీల్దార్ మధుకర్, రెవెన్యూ శాఖ సిబ్బంది పాల్గొన్నారు.

# పట్టణంలో అభివృద్ధి పనులు కొనసాగిస్తున్నాము

**కోహిర్ మున్సిపాలిటీని ఆదర్శ మున్సిపాలిటీగా తీర్చిదిద్దుతాం....!**






- **కోహిర్ మున్సిపల్ చైర్మన్ ఎం. అశోక్**
- **కోహిర్ పట్టణంలో 99,రోజుల ప్రణాళిక సమావేశం**
- **కార్యక్రమంలో పాల్గొన్న మున్సిపల్ కమిషనర్ శశిధర్, వైస్ చైర్మన్ హన్నాన్ జావీద్**

**హైదరాబాద్ పల్స్ న్యూస్, జూన్ 04,జహీరాబాద్:**
సంగారెడ్డి జిల్లా కోహిర్ పట్టణంలో 99,రోజుల ప్రణాళికలో భాగంగా సమావేశం నిర్వహించడం జరిగింది.రాష్ట్రంలోని పట్టణ రూపురేఖలు మార్చే దిశగా ప్రభుత్వం ఈ ప్రత్యేక కార్యక్రమాన్ని చేపట్టింది. మున్సిపాలిటీ ప్రాంతాల్లో మౌలిక సదుపాయాల కల్పన, పారిశుధ్య మెరుగుదలే లక్ష్యంగా 99 రోజుల ప్రత్యేక కార్యాచరణ ప్రకటించింద అన్నారు.ఈ నెల 6 నుంచి మే 31 వరకు ఏ రోజు ఏ పని పూర్తి చేయాలో స్పష్టమైన గడువు విధిస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసిందని దానిలో భాగంగా పట్టణంలో అభివృద్ధి పనులు కొనసాగిస్తున్నామని కోహిర్ మున్సిపల్ చైర్మన్ ఎం. అశోక్ అన్నారు. ఈ సమావేశంలో భాగంగా ఆయన మాట్లాడుతూ ప్రజా సమస్యలను పరిష్కరించడం, ప్రభుత్వ సేవలను ప్రజలకు సమర్థంగా అందించడం వంటి లక్ష్యాలతో ప్రభుత్వం ఈ కార్యక్రమాన్ని చేపట్టింది అన్నారు. గ్రామ పంచాయతీ నుంచి జిల్లా స్థాయి వరకు పరిసరాల పరిశుభ్రత, కార్యాలయాల్లో పెండింగ్ ఫైళ్ల క్లియరెన్స్, ప్రజారోగ్యం, రోడ్డు భవన నిర్మాణాలు, రైతు సంక్షేమం, వ్యవసాయం, విద్య, యువత, క్రీడలు, మహిళల అభ్యున్నతి, పర్యావరణం తదితరలు అంశాలు ఇందులో ఉన్నాయని అన్నారు రాబోయే రోజుల్లో కోహిర్ మున్సిపాలిటీని అన్నిరకాలుగా అభివృద్ధి చేస్తామని అన్నారు. అయితే ఈ యాక్షన్ ప్లాన్ లో భాగంగా ముఖ్యంగా ప్రభుత్వం నిర్వహించిందని అన్నారు. ఈ కార్యక్రమంలో కోహిర్ మున్సిపల్ కౌన్సిలర్లు,మున్సిపల్ సిబ్బంది అధికారులు, నాయకులు, పట్టణ ప్రజలు పాల్గొన్నారు.

హైదరాబాద్ పల్స్

# రైతులకు మెరుగైన సేవలే లక్ష్యం

**పురుగుమందుల విక్రయాలు పెంచాలని సంఘ తీర్మానం**

**రైతులకు నాణ్యమైన పురుగుమందులు అందించడమే లక్ష్యం**



**హైదరాబాద్ పల్స్ న్యూస్, జూన్ 04, భద్రాద్రి జిల్లా ప్రతినిధి :**
భద్రాద్రి కొత్తగూడెం జిల్లా బూర్గంపహాడ్‌లోని పిఎఫ్ఓ పీఏసీఎస్ బూర్గపహాడ్ సంఘ కార్యాలయంలో గురువారం సంఘ అధ్యక్షులు బిక్కసాని శ్రీనివాసరావు అధ్యక్షతన సాధారణ సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో సంఘ వ్యాపారాభివృద్ధి, రైతులకు మరింత మెరుగైన సేవలు అందించేందుకు తీసుకోవాల్సిన చర్యలు, భవిష్యత్తులో చేపట్టాల్సిన వ్యాపార కార్యక్రమాల పై సభ్యులు సుదీర్ఘంగా చర్చించారు. వ్యవసాయ రంగంలో మారుతున్న పరిస్థితులకు అనుగుణంగా రైతులకు అవసరమైన నాణ్యమైన వ్యవసాయ ఉత్పత్తులు అందుబాటులో ఉంచడం ద్వారా సంఘ కార్యకలాపాలను విస్తరించాల్సిన అవసరం ఉందని సభ్యులు అభిప్రాయపడ్డారు. ముఖ్యంగా ఖరీఫ్ సీజన్‌ను దృష్టిలో ఉంచుకుని రైతులకు నాణ్యమైన పురుగుమందులు, ఎరువులు ఇతర వ్యవసాయ అవసరాలను సకాలంలో అందించడం ద్వారా సంఘంపై రైతుల్లో మరింత విశ్వాసం పెరుగుతుందని పేర్కొన్నారు.సమావేశంలో సభ్యులు ప్రధానంగా పురుగుమందుల వ్యాపార విస్తరణపై చర్చించారు. ప్రస్తుత పరిస్థితుల్లో రైతులకు పురుగుల బెడద అధికంగా ఉండటంతో నాణ్యమైన పురుగుమందుల అవసరం పెరిగిందని, ఈ అవకాశాన్ని వినియోగించుకుంటూ సంఘం ద్వారా పురుగుమందుల విక్రయాలను విస్తృత స్థాయిలో చేపట్టాలని సభ్యులు సూచించారు. దీనివల్ల రైతులకు సరసమైన ధరలకు నాణ్యమైన ఉత్పత్తులు అందించడంతో పాటు సంఘ ఆదాయాన్ని కూడా పెంచుకోవచ్చని అభిప్రాయపడ్డారు. అనంతరం సభ్యులందరూ ఏకగ్రీవంగా పురుగుమందుల వ్యాపారాన్ని అధిక స్థాయిలో నిర్వహించేందుకు అంగీకరించి తీర్మానం చేశారు. రైతులకు నాణ్యమైన వ్యవసాయ ఇన్‌పుట్లు అందించడమే లక్ష్యంగా ఈ నిర్ణయం తీసుకున్నట్లు సమావేశంలో వెల్లడించారు. ఈ తీర్మానం అమలు ద్వారా రైతులకు మెరుగైన సేవలు అందడంతో పాటు సంఘ ఆర్థిక స్థితి మరింత బలోపేతం అవుతుందని సభ్యులు ఆశాభావం వ్యక్తం చేశారు.సంఘం భవిష్యత్తులో రైతు సంక్షేమం, వ్యవసాయాభివృద్ధి, మార్కెటింగ్ అవకాశాల పెంపు, రైతులకు అవసరమైన సేవల విస్తరణ వంటి అంశాలపై మరిన్ని కార్యక్రమాలు చేపట్టాలని సమావేశంలో నిర్ణయించారు. ఈ సమావేశంలో సంఘ డైరెక్టర్లు, సభ్యులు మరియు ఇతర ప్రతినిధులు పాల్గొని తమ అభిప్రాయాలను వెల్లడించారు.

# మోతేపట్టి నగర్ అభివృద్ధికి సమన్వయంతో పనిచేయాలి

**గ్రామసభలో ప్రజల సమస్యలను నేరుగా విన్న జడ్పీ సీఈఓ నాగలక్ష్మి**




**హైదరాబాద్ పల్స్ న్యూస్, జూన్ 04, భద్రాద్రి జిల్లా ప్రతినిధి :**
బూర్గంపహాడ్ మండల పరిధిలో గల మోతేపట్టి నగర్ గ్రామపంచాయతీ కార్యాలయంలో సర్పంచ్ పోతునురి సూరమ్మ అధ్యక్షతన ప్రత్యేక గ్రామసభను ఘనంగా నిర్వహించారు. గ్రామ ప్రజల సమస్యలను నేరుగా తెలుసుకుని వాటి పరిష్కారానికి చర్యలు తీసుకోవడం లక్ష్యంగా ఏర్పాటు చేసిన ఈ గ్రామసభకు జిల్లా పరిషత్ ముఖ్య కార్యనిర్వహణాధికారి (సీఈఓ) నాగలక్ష్మి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. గ్రామసభ ప్రారంభానికి ముందు గ్రామంలోని పలు ప్రాంతాల పరిస్థితులపై అధికారుల నుంచి వివరాలు తెలుసుకున్న ఆమె, అనంతరం గ్రామస్తులతో ప్రత్యక్షంగా మాట్లాడి వారి సమస్యలను వినిపించుకునే అవకాశం కల్పించారు.గ్రామసభలో తాగునీటి సరఫరా, అంతర్గత రహదారుల మరమ్మతులు, పారిశుద్ధ్య నిర్వహణ, విద్యుత్ సమస్యలు, డ్రైనేజీ వ్యవస్థ, సంక్షేమ పథకాల అమలు, వ్యవసాయ అవసరాలు, ఆరోగ్య సేవలు, విద్యా సదుపాయాలు తదితర అంశాలపై గ్రామ ప్రజలు తమ సమస్యలను అధికారుల దృష్టికి తీసుకువచ్చారు. ప్రతి అంశాన్ని శ్రద్ధగా విన్న జడ్పీ సీఈఓ నాగలక్ష్మి, ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించడంలో అధికారులు నిర్లక్ష్యం ప్రదర్శించకుండా బాధ్యతాయుతంగా వ్యవహరించాలని సూచించారు. గ్రామస్థుల నుంచి వచ్చిన వినతులను సంబంధిత శాఖలకు పంపించి వాటిపై వెంటనే చర్యలు తీసుకునేలా చూడాలని అధికారులకు ఆదేశించారు.గ్రామాల సమగ్రాభివృద్ధికి గ్రామసభలు ఎంతో ఉపయోగపడతాయని నాగలక్ష్మి పేర్కొన్నారు. ప్రజల అవసరాలను గుర్తించి, వాటికి అనుగుణంగా అభివృద్ధి కార్యక్రమాలను అమలు చేయడం ద్వారా గ్రామాల రూపురేఖలు మారుతాయని ఆమె అన్నారు. ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాల ప్రయోజనాలు అర్హులైన ప్రతి కుటుంబానికి చేరేలా అధికారులు ప్రత్యేక శ్రద్ధ వహించాలని సూచించారు. అలాగే గ్రామంలో పరిశుభ్రత, పచ్చదనం, తాగునీటి నిర్వహణ, మహిళా శిశు సంక్షేమం, విద్యా ప్రమాణాల మెరుగుదల వంటి అంశాలకు ప్రాధాన్యత ఇవ్వాలని పేర్కొన్నారు. అధికారులు గ్రామ ప్రజలతో నిరంతరం అందుబాటులో ఉండి వారి సమస్యలను తెలుసుకోవాలని, సమస్యలు పెద్దవిగా మారకముందే పరిష్కార మార్గాలు చూపాలని ఆమె సూచించారు. ప్రజల భాగస్వామ్యంతోనే గ్రామాభివృద్ధి సాధ్యమవుతుందని, ప్రభుత్వ కార్యక్రమాల విజయవంతమైన అమలుకు గ్రామస్తుల సహకారం ఎంతో అవసరమని తెలిపారు. గ్రామ ప్రజలు కూడా తమ బాధ్యతలను గుర్తించి గ్రామాభివృద్ధి కార్యక్రమాల్లో చురుకుగా పాల్గొనాలని ఆమె పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సంబంధిత శాఖ అధికారులు, ప్రజాప్రతినిధులు ప్రముఖ నాయకులు స్థానిక ప్రజలు పాల్గొన్నారు.

# కల్లేగాంలో బడిబాట ర్యాలీ.. గ్రామసభ : ఎ.సి.ఎం.ఓ ఉద్ధవ్

**హైదరాబాద్ పల్స్ న్యూస్, జూన్ 04, కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లా ప్రతినిధి:**
కొమరం భీం ఆసిఫాబాద్ జిల్లా కెరమెరి మండలం కల్లేగాం గ్రామంలో బడిబాట కార్యక్రమం ఉత్సాహంగా జరిగింది. రాష్ట్రం లోని సర్కార్ బడుల్లో ఎన్‌రోల్‌మెంట్ పెంచేందుకు పాఠశాల విద్యాశాఖ నిర్వహిస్తున్న బడిబాట కార్యక్రమంలో భాగంగా కల్లేగాంలో ర్యాలీ, గ్రామసభ నిర్వహించారు. ముఖ్య అతిథిగా పాల్గొన్న ఎ సి ఎం ఓ ఉద్ధవ్ – బడి వయసు పిల్లలందరినీ తప్పనిసరిగా పాఠశాలల్లో చేర్పించాలని స్పష్టం చేశారు. బడి బయట మిగిలిన పిల్లలను గుర్తించి వారికి విద్య అందేలా చర్యలు తీసుకోవాలని నొక్కి చెప్పారు. పదో తరగతి పరీక్షలు రాసిన విద్యార్థులకు కెరీర్ గైడెన్స్ అందించాలని, వారు తమ అభిరుచికి తగిన జూనియర్ కళాశాలలు లేదా ఇతర విద్యాసంస్థల్లో తప్పకుండా చేరాలని సూచించారు. ఈ నెల 12న కొత్త విద్యా సంవత్సరం ప్రారంభమవుతున్న నేపథ్యంలో ఆశ్రమ పాఠశాలలు, వసతి గృహాల విద్యార్థులు తొలిరోజే హాజరు కావాలని ఆదేశించారు.ఈ ప్రత్యేక డ్రైవ్ ద్వారా తల్లిదండ్రులు, స్థానిక ప్రజాప్రతినిధులు, గ్రామ పెద్దలు, టీచర్లు అందరూ భాగస్వామ్యమవుతారు. ప్రతి హ్యాబిటేషన్‌లో విద్యార్థుల వివరాలను విలేజ్ ఎడ్యుకేషన్ రిజిస్టర్‌లో నమోదు చేయడం కూడా ఈ కార్యక్రమంలో భాగంగా చేపడతారు. విద్యార్థులు లేని జీరో ఎన్‌రోల్‌మెంట్ పాఠశాలలను గుర్తించడం కూడా లక్ష్యంగా పెట్టుకున్నారు. కెరమెరి మండలం కొమరం భీం ఆసిఫాబాద్ జిల్లాకు చెందినది. మండలంలో 46 రెవెన్యూ గ్రామాలు ఉన్నాయి. గిరిజన జనాభా అధికంగా ఉన్న ఈ మండలంలో పిల్లలందరికీ విద్య అందించడం బడిబాట ముఖ్య లక్ష్యం. ఉపాధ్యాయులు నైతం నారాయణ, అరుణ, గోపాల్, ఎస్ఆర్‌పీ చాకటి శ్యామ్‌రావు, అంగన్‌వాడీ సిబ్బంది, గ్రామ పెద్దలు, యువకులు, తల్లిదండ్రులు భారీ సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.




# ప్రజల ఆశీర్వాదమే నా బలం, చివరి రక్తపు బొట్టు వరకు ప్రజాసేవలోనే ఉంటా

**మాజీ మంత్రి వనమా వెంకటేశ్వరరావు**

హైదరాబాద్ పల్స్ న్యూస్, మే 04, భద్రాద్రి జిల్లా ప్రతినిధి : రాజకీయాలకు అతీతంగా, తన పుట్టిన గడ్డైన పాతపాల్వంచలో మాజీ మంత్రి, ప్రజానాయకుడు వనమా వెంకటేశ్వరరావు వనమా పద్మావతి ని పాతపాల్వంచ ప్రజలు, అభిమానులు, పాతతరం నాయకులు, స్నేహితులు ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా వనమా మాట్లాడుతూ, ప్రజల ఆశీర్వాదమే నా బలం. నా జీవితం ఒక తెరిచిన పుస్తకం. ప్రజల ఆదరణ, అభిమానుల అండదండలతోనే అంచెలంచెలుగా రాజకీయంగా ఎదిగాను. పాతపాల్వంచ గ్రామంలో ఓ సాధారణ రైతు కుటుంబంలో జన్మించిన నేను, గ్రామ సర్పంచ్‌గా ప్రజాసేవను ప్రారంభించి, మున్సిపల్ చైర్మన్‌గా, ఆర్టీసీ చైర్మన్‌గా, నాలుగు సార్లు ఎమ్మెల్యేగా, మంత్రిగా పనిచేసే అవకాశం ప్రజల వల్లే దక్కింది అని అన్నారు. కొత్తగూడెం నియోజకవర్గం నాకు కన్నతల్లి లాంటిది. ఈ ప్రాంత ప్రజలు, రైతులు, కార్మికుల సంక్షేమం కోసం ఎన్నో ఉద్యమాలు చేశాను. అవసరమైతే ఆమరణ నిరాహార దీక్షలు కూడా చేశాను. తెలంగాణ రాష్ట్ర సాధన కోసం జరిగిన ఉద్యమంలోనూ చురుకుగా పాల్గొన్నాను. ప్రజలు మెచ్చే విధంగా పాలన అందించేందుకు ఎల్లప్పుడూ కృషి చేశాను అని పేర్కొన్నారు.పాతపాల్వంచ మట్టి నుంచి ప్రారంభమైన తన రాజకీయ ప్రస్థానం ఐదు దశాబ్దాలకు పైగా కొనసాగిందని, తన జీవితంలో సంపాదించుకున్న అతిపెద్ద ఆస్తి ప్రజల ప్రేమాభిమానాలేనని వనమా అన్నారు. నా చివరి రక్తపు బొట్టు వరకు ప్రజాసేవలోనే కొనసాగుతాను. ప్రజల కోసం పనిచేయడమే నా జీవిత లక్ష్యం అని స్పష్టం చేశారు.ఈ సందర్భంగా అభిమానులు వనమా ఐదు దశాబ్దాల రాజకీయ ప్రస్థానం, ప్రజాసేవలో ఆయన చేసిన కృషిని గుర్తు చేసుకున్నారు. వనమా దంపతులతో కలిసి పాత జ్ఞాపకాలను పంచుకుంటూ భావోద్వేగ క్షణాలను ఆస్వాదించారు. పుట్టిన ఊరి ప్రజలు, అభిమానులు పెద్ద సంఖ్యలో హాజరై వనమా దంపతులను ఘనంగా సత్కరించడం విశేషంగా నిలిచింది.ఈ కార్యక్రమంలో హరి సత్యనారాయణ,శేషం రాజు, జాన్మియా, గంధమల రాజయ్య,ముత్యాల వీరభద్రం, పరిటాల విష్ణుమూర్తి, దేవదానం, అల్లం వెంకట్రామయ్య, మాజీ ఎమ్మెల్యే పిచ్చయ్య మనవరాలు జయమ్మ,చాంద్ పాషా, ఎస్కే ఖాసిం, ముత్యాల రమణమూర్తి, కార్పొరేటర్లు బత్తుల మధుచంద్, జీవీఆర్, గుణచరిత్,పాత పాల్వంచ ప్రజలు, ముత్యాల ప్రవీణ్, బత్తుల నాగరాజు,కిలారి సుజాత, డాక్టర్ మస్తాన్,వాటర్ ప్లాంట్ గౌస్, పిల్లల గంగాధర్, బొందిలి శేషగిరి, యాదయ్య, ఏనుగుల శ్రీను, మిరియాల అలివేలు జూపెల్లి దుర్గాప్రసాద్, కంచర్ల రామారావు, వాసుమల్ల గౌతమ్,అల్లి సాయికిరణ్, ప్రణయ్ నాయుడు తదితరులు పాల్గొన్నారు.



## విద్యుత్ డిమాండ్ కి అనుగుణంగా
# నూతన సబ్ స్టేషన్లు, ట్రాన్స్ఫార్మర్లు

**నూతన సబ్ స్టేషన్ల కోసం స్థలాల కేటాయింపు..**
**అతి త్వరలో 4 నూతన సబ్ స్టేషన్ల ప్రారంభం..**
**విద్యుత్ శాఖ సమీక్ష సమావేశంలో ఎమ్మెల్యే జిఎంఆర్**

**పటాన్చెరు, హైదరాబాద్ పల్స్ న్యూస్, జూన్ 04 :** శరవేగంగా అభివృద్ధి చెందుతున్న పటాన్చెరు నియోజకవర్గంలో పెరుగుతున్న విద్యుత్ డిమాండ్ కి అనుగుణంగా నూతన సబ్ స్టేషన్లతో పాటు ట్రాన్స్ఫార్మర్ల, స్థంభాల ఏర్పాటుకు చర్యలు తీసుకుంటున్నామని పటాన్చెరు శాసనసభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి తెలిపారు.గురువారం సాయంత్రం పటాన్చెరు డివిజన్ పరిధిలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో.. విద్యుత్ శాఖల అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు.ప్రధానంగా నూతన సబ్ స్టేషన్ల ఏర్పాటు, విద్యుత్ సరఫరా, భూ కేటాయింపులు, పూర్తయిన సబ్ స్టేషన్ల ప్రారంభోత్సవాల అంశాలపై చర్చించారు. పటాన్చెరు డివిజన్ పరిధిలోని ఎంపీడీవో కార్యాలయం ఆవరణలో నిర్మించిన ఇండోర్ సబ్ స్టేషన్, సింఫనీ కాలనీ, పోచారం, లకడారం సబ్ స్టేషన్లు పనులు తుది దశకు చేరుకున్నయని.. అతి త్వరలో వీటిని ప్రారంభించబోతున్నట్లు తెలిపారు.మాదారం, రామేశ్వరంబండ, ఉస్మాన్నగర్, బొల్లారంల పరిధిలో సబ్స్టేషన్ల ఏర్పాటు కోసం భూ కేటాయింపులు సైతం పూర్తయ్యాయని.. ఆర్థిక శాఖ నుండి ఒక్కో సబ్స్టేషన్కు ఐదు కోట్ల రూపాయల నిధులు మంజూరు కావాల్సి ఉందని తెలిపారు. వెంటనే నిధులు మంజూరు చేయాలని సంబంధిత శాఖ ఉన్నతాధికారులకు విన్నవించడం జరిగిందని తెలిపారు.నియోజకవర్గ పరిధిలో ఇనుప విద్యుత్ స్తంభాలు ఎట్టి పరిస్థితుల్లో ఉండకూడదని .. తక్షణమే తొలగించి సిమెంట్ స్తంభాలు ఏర్పాటు చేయాలని ఆదేశించారు. గ్రామీణ ప్రాంతాల్లో విద్యుత్ఘాతంతో పశువులు మృతి చెందితే కాలయాపన చేయకుండా వెంటనే సంబంధి



రైతులకు నష్టపరిహారం చెల్లించేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. నూతన సబ్స్టేషన్ల ఏర్పాటు కోసం ప్రతిపాదనలు అందిస్తే రెవెన్యూ అధికారులతో చర్చించి స్థలాలు కేటాయించడం జరుగుతుందని అధికారులకు తెలిపారు.ప్రస్థత వేసవికాలంలో ప్రజలకు ఎటువంటి ఇబ్బందులు తలెత్తకుండా నిరంతర విద్యుత్ అందించి అద్భుతంగా పనిచేశారని అభినందించారు. ఇదే స్ఫూర్తితో రాబోయే రోజుల్లోనూ పని చేయాలని కోరారు.మున్సిపాలిటీల పరిధిలో సంబంధిత శాఖల అధికారులతో సమన్వయం చేసుకుంటూ తాగునీటి సరఫరాకు విద్యుత్ కోతలు లేకుండా చూడాలని కోరారు. శిథిలావస్థలో ఉన్న స్తంభాలను వెంటనే తొలగించడంతోపాటు నూతన స్తంభాల ఏర్పాటుకు చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.నిధుల అంశంలో ఇబ్బందులు తలెత్తితే వెంటనే తన దృష్టికి తీసుకొని రావాలని.. వివిధ పరిశ్రమల యాజమాన్యాలతో చర్చించి సిఎస్ఆర్ నిధులు అందిస్తానని హామీ ఇచ్చారు.ఈ సమావేశంలో విద్యుత్ శాఖ డిఈ భాస్కరరావు, ఏడిఈ లు సంజయ్, దుర్గా ప్రసాద్, నాగరాజు, జిన్నారం మాజీ జెడ్పీటీసీ బాల్ రెడ్డి, ఏఈలు పాల్గొన్నారు.

## సరండి గ్రామపంచాయతీ నర్సరీలో
## అసంపూర్తిగా మొక్కల పెంపకం.. పర్యవేక్షణ లోపమే కారణమా?



**హైదరాబాద్ పల్స్ న్యూస్, జూన్ 04, కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లా ప్రతినిధి:**

కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లా వాంకిడి మండలం సరండి గ్రామపంచాయతీ పరిధిలోని నర్సరీలో పెరుగుతున్న మొక్కల పరిస్థితి అసంపూర్తిగా కనిపిస్తోందని స్థానికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. నర్సరీలో కొన్ని మొక్కలు బాగా మొలకెత్తి ఎదుగుతున్నప్పటికీ, మరికొన్ని చోట్ల విత్తనాలు మొలకెత్తకపోవడంతో ఖాళీ ప్రదేశాలు దర్శనమిస్తున్నాయి. దీంతో నర్సరీలో సగం మేర మొక్కల కొరత ఉన్నట్లు గ్రామస్తులు పేర్కొంటున్నారు. ప్రభుత్వం పచ్చదనం పెంపొందించేందుకు నర్సరీల నిర్వహణకు ప్రత్యేక ప్రాధాన్యత ఇస్తున్న నేపథ్యంలో, సరండి గ్రామపంచాయతీ నర్సరీలో ఈ పరిస్థితి ఎందుకు ఏర్పడిందనే ప్రశ్నలు తలెత్తుతున్నాయి. విత్తనాల నాణ్యత, నీటి సరఫరా, ఎరువుల వినియోగం లేదా సకాలంలో సంరక్షణ లేకపోవడం వంటి అంశాలపై అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. స్థానికుల అభిప్రాయం ప్రకారం నర్సరీ నిర్వహణపై సంబంధిత అధికారుల పర్యవేక్షణ సరిగా లేకపోవడం వల్లే ఈ పరిస్థితి నెలకొన్నట్లు తెలుస్తోంది. మొలకెత్తని మొక్కల స్థానంలో కొత్త విత్తనాలు నాటడం, నర్సరీ నిర్వహణపై ప్రత్యేక దృష్టి సారించడం అవసరమని వారు కోరుతున్నారు. అధికారులు వెంటనే నర్సరీ పరిస్థితిని పరిశీలించి, లోపాలపై విచారణ జరిపి తగిన చర్యలు తీసుకోవాలని గ్రామస్తులు డిమాండ్ చేస్తున్నారు. అలాగే భవిష్యత్తులో ఇలాంటి సమస్యలు పునరావృతం కాకుండా నర్సరీల నిర్వహణపై క్రమం తప్పకుండా పర్యవేక్షణ చేపట్టాలని కోరుతున్నారు. గ్రామ పచ్చదనం అభివృద్ధికి కీలకమైన నర్సరీలు పూర్తి స్థాయిలో అభివృద్ధి చెందేలా చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఉందని స్థానికులు అభిప్రాయపడుతున్నారు.

## సరండి గ్రామస్థుల్లో అసంతృప్తి..
# గ్రామసభ సమాచారంలో నిర్లక్ష్యమా..?


**హైదరాబాద్ పల్స్ న్యూస్, జూన్ 04, కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లా ప్రతినిధి:**
కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లా వాంకిడి మండలం సరండి గ్రామపంచాయతీలో ప్రజాపాలన ప్రగతి ప్రణాళికలో భాగంగా గ్రామసభ నిర్వహించబడింది. అయితే ఈ గ్రామసభకు సంబంధించిన సమాచారాన్ని గ్రామంలోని అందరికీ చేరవేయకుండా కేవలం కొంతమందికే తెలియజేశారనే ఆరోపణలు వినిపిస్తున్నాయి. దీంతో గ్రామసభ నిర్వహణ తీరుపై గ్రామస్థుల్లో అసంతృప్తి వ్యక్తమవుతోంది. గ్రామసభ అనేది గ్రామ అభివృద్ధి, ప్రభుత్వ సంక్షేమ పథకాల అమలు, ప్రజల సమస్యల పరిష్కారం, లబ్ధిదారుల ఎంపిక వంటి కీలక అంశాలపై చర్చించే అత్యంత ముఖ్యమైన వేదిక. అలాంటి సమావేశాలకు గ్రామంలోని ప్రతి కుటుంబానికి సమాచారం చేరేలా చూడటం గ్రామపంచాయతీ అధికారుల ప్రాథమిక బాధ్యతగా భావిస్తారు. కానీ ఈసారి గ్రామసభ నిర్వహణ విషయంలో ఆ బాధ్యత సక్రమంగా నిర్వర్తించలేదని పలువురు గ్రామస్థులు ఆరోపిస్తున్నారు. నూతనంగా విధుల్లోకి వచ్చిన కార్యదర్శి గ్రామసభ సమాచారాన్ని డప్పు చాటింపు, మైక్ ప్రకటనలు, వార్డు సభ్యుల ద్వారా సమాచారం పంపించడం లేదా ఇతర ప్రచార మార్గాలను వినియోగించడం వంటి చర్యలు చేపట్టకుండా పరిమిత స్థాయిలోనే సమాచారం ఇచ్చారని గ్రామస్థులు చెబుతున్నారు. దీంతో గ్రామంలోని అనేక మంది సమావేశానికి హాజరుకాలేకపోయారని, తమ అభిప్రాయాలు వెల్లడించే అవకాశాన్ని కోల్పోయామని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికే అనేక ప్రభుత్వ సంక్షేమ పథకాల ఎంపికలో పారదర్శకతపై ప్రజల్లో అనుమానాలు ఉన్న నేపథ్యంలో గ్రామసభలకు సంబంధించిన సమాచారం కూడా అందరికీ చేరకపోవడం ప్రజలను మరింత ఆందోళనకు గురిచేస్తోంది. ముఖ్యంగా పేదలు, నిరుపేదలు, వృద్ధులు, దివ్యాంగులు, అర్హులైన లబ్ధిదారులు గ్రామసభల్లో పాల్గొని తమ సమస్యలను అధికారుల దృష్టికి తీసుకెళ్లే అవకాశం కోల్పోయారని గ్రామస్థులు అంటున్నారు. గ్రామసభల్లో తీసుకునే నిర్ణయాలు గ్రామ భవిష్యత్తును ప్రభావితం చేసే అంశాలు కావడంతో ప్రతి ఒక్కరికీ సమాన అవకాశాలు కల్పించాల్సిన అవసరం ఉందని ప్రజలు అభిప్రాయపడుతున్నారు. గ్రామంలోని అన్ని వాడలు, కాలనీలకు సమాచారం చేరేలా ప్రత్యేక చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు. భవిష్యత్తులో గ్రామసభలు నిర్వహించే ముందు కనీసం కొన్ని రోజుల ముందుగానే ప్రజలకు స్పష్టమైన సమాచారం ఇవ్వాలని, సమావేశ తేదీ, సమయం, స్థలం వివరాలను గ్రామమంతటా ప్రచారం చేయాలని గ్రామస్థులు డిమాండ్ చేస్తున్నారు. అలాగే గ్రామసభలకు సంబంధించిన హాజరు వివరాలు, చర్చించిన అంశాలు, తీసుకున్న నిర్ణయాలను కూడా ప్రజలకు అందుబాటులో ఉంచాలని కోరుతున్నారు. ప్రభుత్వం గ్రామస్థుల భాగస్వామ్యంతో పాలనను ప్రజలకు మరింత చేరువ చేయాలనే ఉద్దేశంతో ప్రజాపాలన ప్రగతి ప్రణాళికను అమలు చేస్తుండగా, క్షేత్రస్థాయిలో సమాచార లోపాలు ఏర్పడితే ఆ లక్ష్యం



నెరవేరదని పలువురు అభిప్రాయపడుతున్నారు. అందువల్ల ఈ అంశంపై సంబంధిత ఉన్నతాధికారులు దృష్టి సారించి, గ్రామసభల నిర్వహణలో పూర్తి పారదర్శకత పాటించేలా చర్యలు తీసుకోవాలని గ్రామస్థులు విజ్ఞప్తి చేస్తున్నారు. గ్రామసభలు నిజమైన ప్రజాస్వామ్య వేదికలుగా నిలవాలంటే సమాచారం అందరికీ చేరడం, ప్రతి గ్రామస్థుడికి పాల్గొనే అవకాశం కల్పించడం అత్యంత అవసరమని స్థానికులు పేర్కొంటున్నారు. దీంతో ప్రభుత్వ పథకాల అమలులో పారదర్శకత పెరగడంతో పాటు అర్హులైన ప్రతి ఒక్కరికీ న్యాయం జరిగే అవకాశాలు మెరుగుపడతాయని వారు ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు.

## ఇంజ మాధవి మహేష్ లకు పెళ్లిరోజు
## శుభాకాంక్షలు తెలిపిన పలువురు ప్రముఖులు

**హైదరాబాద్ పల్స్ న్యూస్, జూన్ 04, యాదాద్రి భువనగిరి జిల్లా ప్రతినిధి :** యాదాద్రి భువనగిరి జిల్లా, రాజపేట మండలం, కాల్వపల్లి గ్రామానికి చెందిన ఎంఈఎఫ్ యాదాద్రి భువనగిరి జిల్లా అధ్యక్షులు ఇంజ మహేష్ మాధవి లకు తెలంగాణ రాష్ట్ర ఆర్ అండ్ బి, సినీమాటోగ్రాఫ్ శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి, తెలంగాణ తొలి ఉప ముఖ్యమంత్రి డాక్టర్ రాజయ్య, మీర్పేట్ మాజీ కార్పొరేటర్ గొల్లూరి అంజయ్య, ఎమ్మార్పీఎస్ నాయకులు, విద్యుత్ శాఖ కార్మికులు, పాత్రికేయ మిత్రులు, రాజపేట మండల సర్పంచులు అన్ని పార్టీల మండల నాయకులు, అభిమానులు వివాహ దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. ఫోన్ ద్వారా కానీ, వాట్సాప్ గ్రూపుల ద్వారా గాని, శుభాకాంక్షలు తెలిపిన అందరికీ మాధవి మహేష్ ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.



## ఇందిరా మహిళా శక్తి భవన నిర్మాణం వేగవంతం చేయాలి : కలెక్టర్ హరిత



**హైదరాబాద్ పల్స్ న్యూస్, జూన్ 04, కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లా ప్రతినిధి:**
కొమరం భీం ఆసిఫాబాద్ జిల్లా కేంద్రం జనకాపూర్లో 6 కోట్ల రూపాయల అంచనాలతో నిర్మిస్తున్న ఇందిరా మహిళా శక్తి భవన నిర్మాణ పనులను కలెక్టర్ కె.హరిత గురువారం పరిశీలించారు. జిల్లా గ్రామీణాభివృద్ధి అధికారి దత్తారావు, పంచాయతీరాజ్ కార్యనిర్వాహక ఇంజనీర్ ధర్మేందర్లతో కలిసి నిర్మాణ స్థలాన్ని సందర్శించి పనుల వివరాలు తెలుసుకున్నారు.భవన నిర్మాణం త్వరగా పూర్తిచేసి ప్రారంభానికి సిద్ధం చేయాలని కలెక్టర్ ఆదేశించారు. రంగు పనులు, విద్యుత్ సంబంధిత పనులు, కిటికీలు, తలుపులు బిగించే పనులను వేగవంతం చేయాలని గుత్తేదారును హెచ్చరించారు. నిర్మాణంలో నాణ్యతా ప్రమాణాలు తప్పనిసరిగా పాటించాలని ఇంజనీరింగ్ అధికారులను ఆదేశించారు.

## మాజీ మంత్రి తన్నీరు హరీష్ రావు కు జన్మదిన శుభాకాంక్షలు తెలియజేసిన ఎమ్మెల్యే జిఎంఆర్



**పటాన్ చెరు, హైదరాబాద్ పల్స్ న్యూస్, జూన్ 04 :**
తెలంగాణ రాష్ట్ర మాజీ మంత్రి, బిఆర్ఎస్ పార్టీ శాసనసభ డిప్యూటీ ఫ్లోర్ లీడర్ తన్నీరు హరీష్ రావు పుట్టిన రోజు సందర్భంగా పటాన్చెరు ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి ఆయనకు హృదయ పూర్వక శుభాకాంక్షలు తెలియజేశారు. గురువారం హైదరాబాద్ లోని హరీష్ రావు నివాసానికి వెళ్లి ఎమ్మెల్యే జిఎంఆర్.. ఆయనకు శాలువ కప్పి పుష్పగుచ్చం అందించి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. హరీష్ రావు పరిపూర్ణ ఆరోగ్యంతో, చిరకాలం ప్రజా సేవలో ఉండాలని ఆయన అభిలషించారు. ఈ కార్యక్రమంలో అమీన్పూర్ మున్సిపల్ మాజీ చైర్మన్ తుమ్మల పాండురంగారెడ్డి, మాజీ వైస్ చైర్మన్ నరసింహ గౌడ్, మాజీ ప్రజా ప్రతినిధులు, బి ఆర్ ఎస్ పార్టీ సీనియర్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



## ప్రజా పాలన ప్రణాళిక పై అవగాహన కార్యక్రమం



**హైదరాబాద్ పల్స్ న్యూస్, జూన్ 04, సిద్దిపేట జిల్లా :**
వర్గల్ ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా వర్గల్ మండల కేంద్రంలో గురువారం అవగాహన సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ప్లాస్టిక్ వినియోగాన్ని నిషేధించి తడి పొడి చెత్త వేరువేరుగా సేకరించే విధానంపై ప్రజలకు అవగాహన కల్పించారు. అలాగే ప్రభుత్వ పాఠశాలలో కొత్త విద్యార్థుల ప్రవేశాల పెంపు కోసం విద్యా ప్రాముఖ్యతను వివరించి తల్లిదండ్రులు ప్రభుత్వ పాఠశాలల్లో చేర్పించాలని కోరారు.

# ప్రకృతి వనరుల పరిరక్షణ అందరి బాధ్యత : ఎఫ్ఆర్వో శ్రీనివాస్



**హైదరాబాద్ పల్స్ న్యూస్, జూన్ 04, కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లా ప్రతినిధి::** అడవులు, వన్యప్రాణులను సంరక్షించి భవిష్యత్ తరాలకు అందించాల్సిన బాధ్యత అందరిపై ఉందని ఎఫ్ఆర్వో శ్రీనివాస్ అన్నారు. ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా గురువారం సిర్పూర్ రేంజ్ కార్యాలయంలో విద్యార్థులకు వ్యాసరచన, చిత్రలేఖన పోటీలు నిర్వహించి ప్రకృతి వనరుల పరిరక్షణపై అవగాహన కల్పించారు. గతంతో పోలిస్తే అటవీ సంపద, కొన్ని వన్యప్రాణుల జాతులు తగ్గిపోయాయని పేర్కొన్నారు. కార్యక్రమంలో డీఆర్వో తిరుపతి, సెక్షన్ అధికారులు మోహన్‌రావు, బాలాజీ, అటవీ సిబ్బంది పాల్గొన్నారు.

# భువనగిరి ప్రభుత్వ ఆసుపత్రిలో దారుణం.. మృతదేహం పై పుస్తెలతాడు మాయం.!



**హైదరాబాద్ పల్స్ న్యూస్, జూన్ 04, యాదాద్రి భువనగిరి ప్రతినిధి:** భువనగిరి జిల్లా ఆస్పత్రిలో చనిపోయిన మహిళ మెడలో నుంచి మూడు తులాల బంగారు పుస్తెల తాడు మాయం అయిన ఘటన యాదాద్రి భువనగిరి జిల్లా కేంద్ర ఆస్పత్రిలో చోటుచేసుకుంది. బాధితులు తెలిపిన వివరాల ప్రకారం.. వలిగొండ మండలం వర్కట్‌పల్లికి చెందిన సుష్మిత అనే గర్భవతి అనారోగ్యంతో బాధపడుతు అర్ధరాత్రి రెండు గంటల సమయంలో జిల్లా ఆసుపత్రికి భర్త నాగరాజు తీసుకుని వచ్చారు. సుస్మిత ఆరోగ్య పరిస్థితి బాగా లేకపోవడంతో తెల్లవారుజామున మృతి చెందినది. మృతురాలు మెడలో ఉన్న మూడు తులాల పుస్తెలతాడు కనిపించకుండా పోయిందని బంధువుల ఆరోపించారు. ఆసుపత్రిలో పుస్తెల తాడు మాయం అయిందని మృతురాలు బంధువులు పోలీసులకు ఫిర్యాదు చేశారు. భువనగిరి పట్టణ పోలీసులు కేసు నమోదు చేసుకుని సీసీ టీవీ ఫుటేజ్‌లను పరిశీలిస్తున్నారు. ఆస్పత్రి సిబ్బంది నిర్లక్ష్యంపై మృతురాలు బంధువులు జిల్లా కేంద్ర ఆసుపత్రి ముందు బైఠాయించి నిరసన వ్యక్తం చేశారు.

# దాస్నాపూర్ అగ్ని ప్రమాద బాధితులకు జిల్లా కలెక్టర్ హరిత సాయం



**హైదరాబాద్ పల్స్ న్యూస్, జూన్ 04, కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లా ప్రతినిధి:** కొమరం భీం ఆసిఫాబాద్ జిల్లా కేంద్రం దాస్నాపూర్‌లో జరిగిన అగ్ని ప్రమాదంలో ఇళ్లు కాలిపోయిన బాధిత కుటుంబాలకు కలెక్టర్ కె.హరిత తక్షణ సహాయం అందించారు.పూర్తిగా నష్టపోయిన రెండు కుటుంబాలకు రూ.95,100 తక్షణ సహాయంగా అందజేశారు. పాక్షికంగా ఇల్లు దెబ్బతిన్న కుటుంబానికి రూ.9 వేలు మంజూరు చేశారు. జిల్లా ఇన్చార్జి మంత్రి జూపల్లి కృష్ణారావు, గృహ నిర్మాణ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి ఆదేశాల మేరకు బాధిత కుటుంబాలకు ఇందిరమ్మ ఇళ్లు మంజూరు చేయాలని హౌసింగ్ పీడీని కలెక్టర్ ఆదేశించారు. బాధిత కుటుంబాలకు అవసరమైన అన్ని సహాయక చర్యలు కొనసాగుతాయని కలెక్టర్ హరిత స్పష్టం చేశారు.

# ప్రజల కోసమే ప్రభుత్వ కార్యక్రమాలు : యువరాజ్ మర్మాట్

**హైదరాబాద్ పల్స్ న్యూస్, జూన్ 04, కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లా ప్రతినిధి:** ఆసిఫాబాద్ మండలం బాబాపూర్ గ్రామంలో నిర్వహించిన ప్రత్యేక గ్రామసభలో జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) యువరాజ్ మర్మాట్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా "అమ్మ పేరు మీద ఒక మొక్క" కార్యక్రమంలో మొక్కలు నాటారు. ప్రభుత్వ సంక్షేమ, అభివృద్ధి పథకాలు అర్హులైన ప్రతి



ఒక్కరికీ చేరేలా చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. ఘన వ్యర్థాల నిర్వహణ, గ్రామ పరిశుభ్రత, వర్షాకాల సన్నద్ధత, దోమల నివారణపై ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. రైతులు పంటల మార్పిడి, ఆధునిక సాగు పద్ధతులను అనుసరించాలని, యువత మాదకద్రవ్యాలకు దూరంగా ఉండాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో జిల్లా, మండల అధికారులు, ప్రజాప్రతినిధులు, గ్రామస్థులు పాల్గొన్నారు.

# వాట్సాప్ గ్రూప్ ద్వారా 55 మంది యువకులు అగ్నివీర్ కు సెలెక్ట్.....

**వాట్సాప్ విప్లవం "కోచింగ్ సెంటర్" లేదు...55 మంది యువకులు ఆర్మీ అగ్నివీర్ లో సెలక్షన్....**

**ప్రైవేట్ అకాడమీల సామ్రాజ్యాన్ని కదిలించిన ఎస్.వై.ఎం.ఎస్.....**

**ఫీజు రూ,0 ..."కసి 100 శాతం" పల్లె బిడ్డలు తిరగరాసిన చరిత్ర...**

**బిల్డింగ్ అవసరం లేదు, కసి ఉంటే చాలు....**

**ఎస్.వై.ఎం.ఎస్ ఫోండర్లు డా, లోకేష్ ముదిరాజ్, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బండారి ప్రసాద్ ముదిరాజ్**





**హైదరాబాద్ పల్స్ న్యూస్, జూన్ 04, యాదాద్రి భువనగిరి జిల్లా ప్రతినిధి :** విద్య అంటే వ్యాపారం కాదు, సేవ అని నిరూపిస్తూ సైనిక యూత్ మోటివేషనల్ సొసైటీ (ఎస్.వై.ఎం.ఎస్)భారత దేశ చరిత్రలోనే ఒక కొత్త అధ్యాయం లిఖించింది. లక్షల రూపాయల ఫీజులు, కోట్ల రూపాయల ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ అనే ముసుగులో నడుస్తున్న ప్రైవేట్ డిఫెన్స్ అకాడమీల ముఖాలపై చెళ్లుమనిపించేలా,కేవలం ఒక వాట్సాప్ గ్రూప్ ద్వారా 2026 భారత సైన్యం అగ్నివీర్ రిక్రూట్‌మెంట్‌లో 55 మంది యువకులకు ఉద్యోగాలు వచ్చేలా చేసి సంచలనం సృష్టించింది. తెలంగాణ ౘ ఆంధ్రప్రదేశ్ రెండు రాష్ట్రాల నుండి వచ్చిన ఈ 55 మంది యువకులు ఇప్పుడు దేశ సరిహద్దులను కాపాడే భాగ్యం పొందారు.

**1. ఇది రిజల్ట్ కాదు,ఇది ఒక తిరుగుబాటు**

గత దశాబ్ద కాలంగా డిఫెన్స్ కోచింగ్ అంటే సామాన్యుడికి అందనంత దూరం.ఏడాదికి ?1.5 లక్షల నుండి ?4 లక్షల వరకు ఫీజులు వసూలు చేసి, 5 లేదా 10 మంది సెలెక్ట్ అయ్యారంటే గొప్పగా చెప్పుకుంటున్న అకాడమీల మధ్యలో ఎస్.వై.ఎం.ఎస్ ఒక్కసారిగా 55 మంది సెలెక్ట్ ఐన వారితో ఎంట్రీ ఇచ్చింది.

విశేషం ఏమిటంటే: ఫీజు – ?0.

బిల్డింగ్ – లేదు.


ఉన్నదల్లా – ఒక కల, ఒక లక్ష్యం, ఒక వాట్సాప్ గ్రూప్.

ఎంపికైన 55 మందిలో 50 మంది రైతు, వ్యవసాయ కూలీ, ఆటో డ్రైవర్, చిన్న దుకాణం నడిపే కుటుంబాలకు చెందినవారే. వారి తల్లిదండ్రుల కళ్లల్లో ఈరోజు ఆనందబాష్పాలతో "మా కొడుకు ఆర్మీలో ఉన్నాడు" అని గర్వంగా చెప్పుకుంటున్నారు.

**2. ఎస్.వై.ఎం.ఎస్ సక్సెస్ ఫార్ములా - 3 సూత్రాలు**

**సూత్రం 1: జీరో ఫీజు,మాక్స్ కమిట్మెంట్**

పేద విద్యార్థి ఆర్థిక పరిస్థితి అతని కలకు అడ్డుకాకూడదు.ఈ సిద్ధాంతంతో ఎస్.వై.ఎం.ఎస్ అన్ని




స్టడీ మెటీరియల్స్, పిడిఎఫ్ నోట్స్,డైలీ 100 ప్రశ్నల మాక్ టెస్ట్,ఫిజికల్ ఫిట్‌నెస్ ట్రైనింగ్ వీడియోలను ఉచితంగా అందించింది.

సూత్రం 2: 24ఞ7 వ్యక్తిగత మెంటార్‌షిప్ ఎస్.వై.ఎం.ఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బండారి ప్రసాద్ ముదిరాజ్ ప్రతి విద్యార్థికి పర్సనల్ మెంటార్.అర్ధరాత్రి 2 గంటలకు వచ్చిన డౌట్ అయినా,పరీక్షకు ముందు వచ్చిన టెన్షన్ అయినా స్వయంగా వాట్సాప్‌లో సమాధానం ఇచ్చేవారు. ఇది ఏ ప్రైవేట్ అకాడమీలోనూ జరగదు.

**సూత్రం 3: పల్లె నుండి పాలిటెక్నిక్**

తెలంగాణ ౘ ఆంధ్ర ప్రదేశ్ లోని అదిలాబాద్ నుండి అనంతపురం వరకు, ప్రతి మండలం నుండి విద్యార్థులను గుర్తించి వారిని ఒకే వేదికపైకి తెచ్చారు. "నువ్వు ఒంటరివి కాదు,నీ వెనుక 1000 మంది సైనికులు ఉన్నారు" అనే భరోసా ఇచ్చారు.


**ఈ విజయ రహస్యం ఏమిటి**

రహస్యం ఏమీ లేదు బ్రదర్.కోచింగ్ సెంటర్ అనేది ఒక సిస్టమ్ కాదు,అది ఒక ఆలోచన కసి,క్రమశిక్షణ,దేశభక్తి ఉంటే వాట్సాప్ కూడా నేషనల్ డిఫెన్స్ అకాడమీ అవుతుంది మా పిల్లలు అదే నిరూపించారు.

# పొట్టిమర్రి బ్రిడ్జి నిర్మాణంలో నాణ్యత పాటించాలి....

**కోట్లాది రూపాయల ప్రజాధనంతో చేపడుతున్న అభివృద్ధి పనుల్లో నాణ్యతకు పెద్దపీట వేయాలి....**

**మాజీ సర్పంచ్ గుంటి కృష్ణ**



**హైదరాబాద్ పల్స్ న్యూస్, జూన్ 04, యాదాద్రి భువనగిరి జిల్లా ప్రతినిధి :** రాజపేట మండలంలోని పొట్టిమర్రి వాగుపై నిర్మిస్తున్న బ్రిడ్జి పనుల్లో తీవ్ర నాణ్యత లోపాలు చోటుచేసుకుంటున్నాయని కాల్వపల్లి మాజీ సర్పంచ్ గుంటి కృష్ణ ఆరోపించారు. ప్రజల రాకపోకలకు అత్యంత కీలకమైన ఈ బ్రిడ్జి నిర్మాణంలో నిబంధనలను పక్కనపెట్టి పనులు నిర్వహిస్తున్నారని ఆయన ఆందోళన వ్యక్తం చేశారు. గురువారం నిర్మాణ పనులను పరిశీలించిన అనంతరం ఆయన విలేకరులతో మాట్లాడుతూ... ప్రభుత్వం కోట్లాది రూపాయల ప్రజాధనాన్ని వెచ్చించి చేపడుతున్న అభివృద్ధి పనుల్లో నాణ్యతకు పెద్దపీట వేయాల్సిన అవసరం ఉందన్నారు. కానీ నిర్మాణంలో ఉపయోగించాల్సిన నాణ్యమైన సిమెంట్, కంకర, ఇసుక, గేజ్ స్టీల్ రాడ్లు సరైన ప్రమాణాలతో వినియోగించడం లేదని ఆయన పేర్కొన్నారు. పనుల్లో సాంకేతిక నిబంధనలను పాటించకపోవడం వల్ల భవిష్యత్తులో బ్రిడ్జి మన్నికపై ప్రభావం పడే అవకాశం ఉందని ,హెచ్చరించారు. ప్రజల భద్రతకు సంబంధించిన అంశంలో ఎలాంటి నిర్లక్ష్యాన్ని నపించబోమన్నారు. వర్షాకాలం సమీపిస్తున్న నేపథ్యంలో నిర్మాణ పనులను వేగవంతం చేయాలనే ఉద్దేశంతో నాణ్యతను పక్కనబెట్టడం సరికాదన్నారు. బ్రిడ్జి నిర్మాణం అనేది సాధారణ పని కాదని, వేలాది మంది ప్రజలు నిత్యం వినియోగించే మౌలిక వసతి అని గుర్తుచేశారు. నాసిరకం పనులు జరిగితే భవిష్యత్తులో ప్రమాదాలు సంభవించే అవకాశాలు లేకపోలేదన్నారు.సంబంధిత శాఖ అధికారులు క్షేత్రస్థాయిలో పర్యవేక్షణను మరింత కట్టుదిట్టం చేయాలని, పనుల ప్రతి దశను పరిశీలించాలని ఆయన డిమాండ్ చేశారు. అవసరమైతే సాంకేతిక నిపుణులతో ప్రత్యేక తనిఖీలు నిర్వహించి నిర్మాణ నాణ్యతను పరీక్షించాలని సూచించారు. పనుల్లో లోపాలు ఉన్నట్లు తేలితే కాంట్రాక్టర్‌తో పాటు బాధ్యులైన అధికారులపై కూడా చర్యలు తీసుకోవాలని కోరారు. ప్రజల సొమ్ముతో చేపడుతున్న పనులు ప్రజలకు దీర్ఘకాలం ఉపయోగపడేలా ఉండాలని, నాసిరకం నిర్మాణాలకు తావివ్వకూడదని అన్నారు. "అభివృద్ధి అంటే కేవలం నిర్మాణాలు చేపట్టడం కాదు. నాణ్యతతో కూడిన నిర్మాణాలను ప్రజలకు అందించడమే నిజమైన అభివృద్ధి. పొట్టిమర్రి వాగు బ్రిడ్జి నిర్మాణంలో జరుగుతున్న లోపాలను వెంటనే సరిదిద్దాలి. లేకపోతే ప్రజల తరఫున పెద్ద ఎత్తున ఉద్యమం చేపడతాం" అని కాల్వపల్లి మాజీ సర్పంచ్ గుంటి కృష్ణ హెచ్చరించారు.స్థానిక ప్రజలు కూడా బ్రిడ్జి నిర్మాణంపై సమగ్ర విచారణ జరిపి, నాణ్యత ప్రమాణాలు ఖచ్చితంగా పాటించేలా చర్యలు తీసుకోవాలని ప్రభుత్వాన్ని కోరారు.

# ఐక్యరాజ్యసమితి భద్రతా మండలిలో పాకిస్థాన్ కు బ్యాడ్ న్యూస్..!



**హైదరాబాద్ పల్స్ న్యూస్, జూన్ 04 :** పశ్చిమాసియాలో ఉద్రిక్తతల కారణంగా ప్రపంచ దేశాలు తీవ్ర సంక్షోభాన్ని చవి చూస్తున్నాయి. ప్రపంచ వాణిజ్యానికి కీలకం అయిన హోర్ముజ్ జలసంధిపై ఇరాన్ ఆంక్షలు విధించిన నేపథ్యంలో పేద, మధ్యతరగతి దేశాలతోపాటు అభివృద్ధి చెందిన, అభివృద్ధి చెందుతున్న దేశాలు కూడా సంక్షోభంలో కూరుకుపోయాయి.ఇక అసలే ఆర్థిక పరిస్థితి అంతంత మాత్రంగా ఉన్న పాకిస్థాన్ పరిస్థితి ఇప్పుడు పెనం మీద నుంచి పొయ్యిలోకి పడినట్లుగా ఉంది. దేశంలో నిరుద్యోగం, ద్రవ్యోల్బణం పెరిగిపోయింది. ప్రజలు ఒక్కపూట గడవటం కోసం నానా కష్టాలు పడుతున్నారు. మరోవైపు పెట్రోల్, డీజిల్, గ్యాస్ రేట్లు భారీగా పెరిగాయి. ఇదిలాఉంటే పాకిస్థాన్ ను నీటి సంక్షోభం కూడా వెంటాడుతోంది. ప్రస్తుతం వేసవి కారణంగా నీరు, విద్యుత్ కొరతతో దేశ ప్రజలు అల్లాడుతున్నారు. ఈక్రమంలో పాకిస్థాన్ కు మరో బిగ్ షాక్ తగిలింది.న్యూయార్క్ లోని ఐక్యరాజ్యసమితి భద్రతా మండలి ప్రధాన కార్యాలయంలో జరిగిన తాజా ఎన్నికలో కీలక మార్పు చోటు చేసుకుంది. ఐక్యరాజ్యసమితి భద్రతా మండలి లో తాత్కాలిక సభ్య దేశంగా కిర్గిస్థాన్ చరిత్రలోనే మొదటిసారిగా ఎన్నికైంది. దాంతో పాకిస్థాన్ ఈ కూటమి నుంచి బయటకు రానున్నట్లు సమాచారం. ఇది పాకిస్థాన్ కు బ్యాడ్ న్యూస్ అనే చెప్పాలి.ఆసియా- పసిఫిక్ ప్రాంతానికి కేటాయించిన ఒక తాత్కాలిక స్థానం కోసం కిర్గిస్థాన్, ఫిలిప్పీన్స్ దేశాల మధ్య తీవ్రమైన పోటీ నెలకొంది. చివరికి కిర్గిస్థాన్ 142 ఓట్లతో ఘనవిజయం సాధించింది. దాంతో ఫిలిప్పీన్స్ కేవలం 49 ఓట్లకే పరిమితం అయింది. 1992 లో ఐక్యరాజ్యసమితిలో చేరిన తర్వాత కిర్గిస్థాన్ ఈ అత్యున్నత మండలికి ఎన్నిక కావడం ఇదే తొలిసారి.. పాకిస్థాన్ స్థానంలో కిర్గిస్థాన్ ను ఎన్నుకుంది ఐక్యరాజ్యసమితి భద్రతా మండలి.ఇక ఐక్యరాజ్యసమితి భద్రతా మండలి లో మొత్తం 15 దేశాలు సభ్యులుగా ఉంటాయి. శాశ్వత సభ్య దేశాలు పీ5 అంటే అమెరికా, బ్రిటన్, ఫ్రాన్స్, రష్యా, చైనా ఉంటాయి. వీటికి వీటో అధికారం ఉంటుంది. తాత్కాలిక సభ్య దేశాలుగా మిగిలిన 10 దేశాలను ప్రాంతాల వారీగా రెండేళ్ల కాలానికి ఎన్నుకుంటారు. అలాగే ఏటా ఐదు కొత్త దేశాలు ఇందులో చేరుతుంటాయి. ఈ ఏడాది కిర్గిస్థాన్ తో పాటు ఆస్ట్రియా, పోర్చుగల్, జింబాబ్వే, ట్రినిడాడ్ అండ్ టొబాగో చేరాయి.

# ఉద్యమకారులకు న్యాయం జరిగే వరకూ నిరంతర పోరాటం

**రాజపేట మండల టీయూజేఏసీ మహిళా అధ్యక్షురాలు ఎడ్ల బాలలక్ష్మి**

హైదరాబాద్ పల్స్ న్యూస్, జూన్ 04, యాదాద్రి భువనగిరి జిల్లా ప్రతినిధి : తెలంగాణ రాష్ట్ర సాధన కోసం అలుపెరుగని ఉద్యమాలు చేసి ఎన్నో కష్టనష్టాలకు అవమానాలకు గురైన వారికి ప్రభుత్వం వెంటనే సరైన గుర్తింపుతో గౌరవం ఇవ్వాలని రాజపేట మండల తెలంగాణ ఉద్యమ జేఏసీ మహిళా అధ్యక్షురాలు ఎడ్ల బాలలక్ష్మి కోరారు. గురువారం రాజపేట విలేకరులతో ఆమె మాట్లాడుతూ... తెలంగాణ ఉద్యమ జేఏసీ జిల్లా అధ్యక్షురాలుగా ఎన్నుకున్న సహకరించిన ప్రతి ఒక్కరికి కృతజ్ఞతలు తెలుపుతూ ఉద్యమకారులకు న్యాయం జరిగే వరకూ నిరంతర పోరాటం చేయనున్నట్లు చెప్పారు. ప్రభుత్వం ప్రత్యేక గుర్తింపు కార్డులు అందజేస్తూ ప్లాటు,



ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేసి హెల్త్ కార్డు, ఉచిత బస్సు రవాణా సదుపాయం, పెన్షన్ లాంటి న్యాయమైన డిమాండ్లను వెంటనే అమలు చేయాలన్నారు.

# పోలీస్ అధికారులు, సిబ్బంది డయల్ 100 కాల్స్ కు త్వరితగతిన స్పందించాలి

**శాంతి భద్రతలకు విఘాతం కలిగించే వారిపై కఠిన చర్యలు తీసుకోవాలి**
**నెలవారీ నేర సమీక్షా సమావేశంలో జిల్లా ఎస్పీ నితికా పంత్**


**హైదరాబాద్ పల్స్ న్యూస్, జూన్ 04, కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లా ప్రతినిధి:**
కొమురం భీమ్ ఆసిఫాబాద్ జిల్లా పోలీస్ కార్యాలయం లో గురువారం జిల్లా ఎస్పీ నితికా పంత్ , జిల్లా పోలీస్ అధికారులతో నెలవారీ నేర సమీక్షా సమావేశాన్ని ఏర్పాటు చేసారు. ఈ సమావేశంలో పాల్గొన్న పోలీస్ అధికారులతో ఎస్పీ మాట్లాడుతూ ప్రతీ కేసులో 'క్వాలిటీ ఆఫ్ ఇన్వెస్టిగేషన్' ద్వారా నేరస్తులకు శిక్షపడే విధంగా చేసి బాధితులకు న్యాయం చేకూర్చాలని సూచించారు. కేసుల విచారణలో జాప్యం చేయరాదని, పోలీస్ అధికారులంతా బాధ్యతగా వ్యవహరించాలని సూచించారు. పెట్రోలింగ్,బ్లూ కోల్ట్స్ వాహనాలతో అధికారులు, సిబ్బంది నిరంతరం గస్తీ కాస్తూ ప్రజలకు అందుబాటులో ఉండాలని, డయల్ 100 కాల్స్ కి త్వరతగతిన స్పందించాలని అన్నారు.అనంతరం జిల్లాలోని అన్ని పోలీస్ స్టేషన్లలో పెండింగ్లో ఉన్న పలు కేసుల వివరాలను అడిగి తెలుసుకొని, వారి పురోగతి కి కృషి చేయాలన్నారు. గంజాయి వంటి మత్తు పదార్ధాలు, మట్కా, జూదం, బెట్టింగ్ లాంటి అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడే వ్యక్తులపై ప్రత్యేక నిఘా ఏర్పాటు చేసి కఠిన చర్యలు తీసుకోవాలని సూచించారు. సీసీ కెమెరాల ప్రాముఖ్యత గురించి ప్రజలలో అవగాహన కల్పించి తమ తమ నివాస ప్రాంతాల్లో మరియు వ్యాపార సముదాయాల్లో సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకునేలా చేయాలని తెలిపారు. ప్రాపర్టీ కేసుల్లో ప్రస్తుతం పోలీసు శాఖ వినియోగిస్తున్న సాంకేతికతను ఉపయోగించి నేరస్తులను పట్టుకుని సొత్తును రికవరీ చేసి భాదితులకు త్వరతగతిన అందేలా చూడాలని తెలిపారు. సైబర్ నేరాల బారిన పడకుండా ప్రజలను ఎప్పటికప్పుడు అప్రమత్తం చేస్తూ అవగాహనా కార్యక్రమాలను ఏర్పాటు చేయాలని కోరారు. ప్రతి పోలీస్ స్టేషన్ పరిధిలో ఎక్కువగా రోడ్డు ప్రమాదాలు జరిగే ప్రదేశాలను గుర్తించి(బ్లాక్ స్పాట్స్) వాటి నివారణకై సంబంధిత అధికారులతో సమన్వయం పాటిస్తూ ప్రమాద నివారణ చర్యలు చేపట్టాలని సూచించారు. పెండింగ్లో ఉన్న కేసుల సత్వర పరిష్కారానికి న్యాయాధికారులతో సమన్వయం పాటిస్తూ బాధితులకు న్యాయం చేకూరేలా పనిచేయాలని తెలిపారు. ప్రతి పోలీస్ స్టేషన్ పరిధిలో నాకాబంది, కమ్యూనిటీ కాంటాక్ట్ ప్రోగ్రామ్స్ నిర్వహించాలని అన్నారు. మద్యం సేవించి వాహనాలను నడుపుతూ,ర్యాష్ డ్రైవింగ్ చేస్తూ రోడ్డు ప్రమాదాలకు కారణమయ్యే వారి గురించి నిరంతరం వాహన తనిఖీలు చేపట్టి పట్టుబడిన వారిపై చట్టపరంగా కేసులు నమోదు చేసి కఠిన చర్యలు తీసుకోవాలని సూచించారు.ఈ సమావేశంలో జిల్లా అదనపు ఎస్పీ (అడ్మిన్) చిత్తరంజన్ , ఆసిఫాబాద్ డిఎస్పీ అశోక్ , జిల్లాలోని ఇన్స్పెక్టర్స్ , సబ్ ఇన్స్పెక్టర్స్ పాల్గొన్నారు.





# 2029 ఎన్నికలే టార్గెట్.. మళ్లీ డీలిమిటేషన్ బిల్లు?

**హైదరాబాద్ పల్స్ న్యూస్, జూన్ 04:**
భారత రాజకీయ చిత్రపటాన్ని మార్చేసే అత్యంత కీలకమైన నియోజక వర్గాల పునర్విభజన (డీలిమిటేషన్) ప్రక్రియపై కేంద్ర ప్రభుత్వం అడుగులు వేగవంతం చేసింది. రాబోయే 2029 లోక్సభ ఎన్నికల కంటే ముందే ఈ ప్రక్రియను పూర్తి చేయాలని కేంద్రం భావిస్తోందని.. ఇందుకు సంబంధించి ఓ కొత్త బిల్లును తీసుకువచ్చే ఆలోచనలో ప్రభుత్వం ఉందని సమాచారం. దశాబ్దాలుగా పెండింగ్లో ఉన్న ఈ ప్రక్రియను పూర్తి చేయడం ద్వారా దేశంలోని పార్లమెంటు నియోజకవర్గాల సరిహద్దులు పూర్తిగా మారనున్నాయి. అయితే దీనిపై రాజకీయంగా భిన్నాభిప్రాయాలు వ్యక్తమవుతున్న నేపథ్యంలో ముందుగా రాజకీయ పార్టీల మధ్య ఒక ఏకాభిప్రాయాన్ని తీసుకురావడానికి కేంద్రం ప్రయత్నాలు మొదలుపెట్టింది.ఈ నియోజకవర్గాల పునర్విభజన బిల్లును చట్టంగా మార్చే ముందు దేశంలోని అన్ని ప్రాంతీయ పార్టీలు, కీలక భాగస్వాములతో కేంద్ర ప్రభుత్వం సంప్రదింపులు జరుపుతోంది. ఇందులో భాగంగా ఇప్పటికే దక్షిణాదికి చెందిన డీఎంకే, పశ్చిమ బెంగాల్కు చెందిన తృణమూల్ కాంగ్రెస్ సహా పలు ఇతర ప్రాంతీయ పార్టీలతో కేంద్ర ప్రతినిధులు చర్చలు జరిపినట్లు సమాచారం. ఈ చర్చల ప్రక్రియ అత్యంత కీలకమైన సమయంలో జరుగుతోంది. ప్రస్తుతం దేశంలోని లోక్సభ స్థానాల కేటాయింపు అనేది 1971 జనాభా లెక్కల ఆధారంగా స్తంభింపజేయబడింది. ప్రస్తుత లోక్సభలో 543 మంది ఎన్నికైన సభ్యులు ఉండగా, ఈ రాజ్యాంగపరమైన గడువు ముగిసిన తర్వాత పునర్విభజన చేపడితే రాష్ట్రాల వారీగా ప్రాతినిధ్యంలో పెద్ద ఎత్తున మార్పులు రావడం ఖాయం.జనాభాను విజయవంతంగా నియంత్రించిన దక్షిణాది రాష్ట్రాలు ఈ పునర్విభజన ప్రక్రియపై మొదటి నుంచీ తీవ్ర ఆందోళన వ్యక్తం చేస్తున్న సంగతి తెలిసిందే. జనాభా నియంత్రణ పాటించినందుకు తమకు లోక్సభ సీట్ల సంఖ్య తగ్గిపోయి, జనాభా పెరిగిన ఉత్తరాది రాష్ట్రాలకు సీట్లు పెరిగితే అది తమకు జరిగే అన్యాయమని ఇక్కడి పార్టీలు వాదిస్తున్నాయి. ఈ ఆందోళనలను కేంద్ర ప్రభుత్వం కూడా గుర్తించిందని.. అందుకే అందరికీ ఆమోదయోగ్యమైన, సమతుల్యమైన ఒక కొత్త ఫార్ములాను రూపొందించే పనిలో పడిందని ప్రభుత్వ వర్గాలు వెల్లడించాయి. నియోజకవర్గాల పునర్విభజన అనేది దేశంలో రాజకీయంగా ఎలాంటి వివాదాలకు దారితీయకుండా, ఫెడరల్ స్ఫూర్తిని కాపాడుతూ, న్యాయమైన ప్రాతినిధ్యం కల్పించేలా ఏకాభిప్రాయ సాధన కోసం కేంద్రం గట్టిగా ప్రయత్నిస్తోంది.ప్రాంతీయ పార్టీలతో ఇప్పటివరకు జరిగిన చర్చలు సానుకూలంగా సాగాయని, చట్టాన్ని ముందుకు తీసుకెళ్లే ముందే ఒక సమగ్రమైన రోడ్మ్యాప్ను ఖరారు చేయాలని ప్రభుత్వం పట్టుదలగా ఉన్నట్లు సమాచారం. అన్ని పార్టీల మధ్య ఓ స్పష్టమైన అవగాహన, ఒప్పందం కుదిరిన వెంటనే కేంద్రం ఈ బిల్లుపై తదుపరి అడుగులు వేయనుంది. రాబోయే సార్వత్రిక ఎన్నికలకు ముందు దేశంలో జరగబోయే అత్యంత ప్రభావవంతమైన రాజకీయ, రాజ్యాంగపరమైన ప్రక్రియలలో ఈ నియోజకవర్గాల పునర్విభజన ఒకటి కానుంది. ఇది దేశ పార్లమెంటరీ ప్రాతినిధ్యాన్ని, కేంద్ర-రాష్ట్రాల సంబంధాలను, దేశ భవిష్యత్తు ఎన్నికల ముఖచిత్రాన్ని శాసించే అవకాశం ఉంది.




# పరిసరాల పరిశుభ్రత పై శ్రద్ధ వహించాలి

## ఎంపిడిఓ ఎం.ఎం షరీఫ్

హైదరాబాద్ పల్స్ న్యూస్, జూన్ 04 రాయికోడ్ :
వర్షాకాలం ప్రారంభం కానున్న నేపథ్యంలో సీజనల్ వ్యాధులు ప్రభలకుండా ఉండేందుకు ప్రతి ఒక్కరు పరిసరాల పరిశుభ్రత పాటించాలని రాయికోడ్ ఎంపిడిఓ ఎం.ఎం షరీఫ్ అన్నారు. గురువారం రాయికోడ్ మండల పరిధిలోని మామిడిపల్లి గ్రామం లో సర్పంచ్ షబానా నాజ్ మహబూబ్ పటేల్ ఆధ్వర్యంలో ప్రజాపాలన పల్లెప్రగతి గ్రామ సభ నిర్వహించారు. సమావేశానికి ఎంపిడిఓ హాజరై మాట్లాడుతూ గ్రామాభివృద్ధి, వర్షాకాల సన్నద్ధత, పారిశుద్ధ్యం, తాగునీటి సరఫరా తదితర అంశాలపై గ్రామస్థులకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా వర్షాకాలంలో తీసుకోవాల్సిన జాగ్రత్తలు, సురక్షిత త్రాగునీటి వినియోగం, ఘన వ్యర్థాల నిర్వహణ, జల సంరక్షణ అవసరం, మొక్కల పెంపకం ద్వారా పర్యావరణ పరిరక్షణ, వన మహోత్సవ కార్యక్రమాల ప్రాధాన్యంపై అధికారులు వివరించారు. అలాగే ఓటర్ల జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ కార్యక్రమం, వరదల సమయంలో చేపట్టాల్సిన భద్రతా చర్యలపై గ్రామస్థులకు సూచనలు చేశారు. గ్రామ అభివృద్ధి కార్యక్రమాల్లో ప్రజలు చురుకుగా భాగస్వాములు కావాలని, పరిశుభ్రమైన వాతావరణం కోసం ప్రతి ఒక్కరూ సహకరించాలని కోరారు. గ్రామస్థులు పలు సమస్యలను సభ దృష్టికి తీసుకురాగా, వాటి పరిష్కారానికి కృషి చేస్తామని అధికారులు, సర్పంచ్ షబానా నాజ్ మహబూబ్ పటేల్ హామీ ఇచ్చారు. అనంతరం గ్రామంలో సర్పంచ్ మహబూబ్ పటేల్ తో కలిసి పర్యటించి గ్రామంలో నూతనంగా ఏర్పాటు చేసిన మంచి నీటి ఫిల్టర్ ను పరిశీలించి సర్పంచ్ ను అభినందించారు. ఈ సందర్భంగా మొక్కలు నాటి నీళ్లు పోశారు. కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి బస్వరాజ్, ఫీల్డ్ అసిస్టెంట్ అల్తాఫ్, వార్డ్ మెంబర్ లు, పలువురు గ్రామ స్థాయి అధికారులు, గ్రామస్తులు పాల్గొన్నారు.






# మిత్రుని కుటుంబానికి 25వేల ఆర్థిక సాయం

**హైదరాబాద్ పల్స్ న్యూస్, జూన్ 04, యాదాద్రి భువనగిరి జిల్లా ప్రతినిధి :** రాజపేట మండలం పాముకుంట గ్రామానికి చెందిన ఎస్ఎస్సి బ్యాచ్ స్నేహితులు తోటి మిత్రుని కుటుంబానికి ఆర్థిక సాయం అందజేసి అండగా నిలిచారు. గురువారం 2005-2006 ఎస్ఎస్సి బ్యాచ్ మిత్రులు అందరు కలిసి 25 వేల రూపాయలు నగదు జమ చేసి మరణించిన జంగ నరేష్ కుటుంబానికి అందజేసి మానసిక ధైర్యాన్ని అందించారు. ఈ కార్యక్రమంలో మిత్రులు రాజపేట మండల సర్పంచ్ల ఫోరం అధ్యక్షులు, పాముకుంట గ్రామ సర్పంచ్ రంగ నరేష్ గౌడ్, గొడుగు యాకూబ్, పట్నం బాలరాజు, గుంటి అనిల్, కోటగిరి సాయిబాబా, గొడుగు లింగం, పాల్గొని అందజేశారు. సహకరించిన మిత్రులందరికీ ధన్యవాదాలు తెలిపారు.



# మహాగావ్‌లో పేకాట స్థావరంపై పోలీసుల దాడి.. 8 మంది అరెస్ట్



**హైదరాబాద్ పల్స్ న్యూస్, జూన్ 04, కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లా ప్రతినిధి:**
కొమరం భీం ఆసిఫాబాద్ డీఎస్పీ అశోక్ ఆధ్వర్యంలో పోలీసులు పేకాట స్థావరంపై దాడి చేసి ఎనిమిది మందిని అరెస్టు చేశారు. గురువారం సిర్పూర్ మండలం మహాగావ్ గ్రామంలో పేకాట నిర్వహిస్తున్నారన్న ముందస్తు సమాచారంతో పోలీసులు ఆకస్మిక తనిఖీలు చేపట్టగా, అక్కడ పేకాట ఆడుతున్న ఎనిమిది మంది పట్టుబడ్డారు. మరో వ్యక్తి పరారీలో ఉన్నట్లు పోలీసులు తెలిపారు.అరెస్టైన వారి వద్ద నుంచి రూ.39 వేల నగదు, ఏడు మొబైల్ ఫోన్లను స్వాధీనం చేసుకున్నట్లు డీఎస్పీ అశోక్ ఆసిఫాబాద్ డీఎస్పీ కార్యాలయం లో తెలిపారు. ఈ ఘటనకు సంబంధించి కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టినట్లు తెలిపారు. అరెస్టైన వారిలో కొడప గంగారాం(పటేల్గూడ), మడావి దుర్నాథ్ (పటేల్గూడ), జాదవ్ అంబాజీ(లింగాపూర్), ఆడే గంగారాం (లింగాపూర్), షేక్ నసిరుద్దీన్ (జైనూర్), షేక్ అబ్బాస్(జైనూర్), మహమ్మద్ సలీం ఖాన్ (జైనూర్), మహమ్మద్ జాకీర్ (ఉట్నూర్) ఉన్నారు. దశరథ్ (కెరమేరి) పరారీలో ఉన్నట్లు పోలీసులు పేర్కొన్నారు.జిల్లాలో పేకాట, జూదం వంటి అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడే వారిపై కఠిన చట్టపరమైన చర్యలు తీసుకుంటామని డీఎస్పీ హెచ్చరించారు. కార్యక్రమంలో జైనూర్ సీఐ రమేష్, సిర్పూర్-యూ ఎస్ఐ విక్రమ్ పాల్గొన్నారు.

# షెడ్యూల్డ్ కులాల కమిషన్ డైరెక్టర్ కు మాజీ మంత్రి మోత్కుపల్లి వినతి....



**హైదరాబాద్ పల్స్ న్యూస్, జూన్ 04, యాదాద్రి భువనగిరి జిల్లా ప్రతినిధి :** మాజీ మంత్రివర్యులు మోత్కుపల్లి నర్సింహులు గురువారం షెడ్యూల్డ్ కులాలు షెడ్యూల్డ్ తెగల జాతీయ కమిషన్ డైరెక్టర్ సునీల్ కుమార్ ని గురువారం కలిసారు. తెలంగాణ రాష్ట్రవ్యాప్తంగా షెడ్యూల్డ్ కులాల వర్గాలకు చెందిన భూముల సేకరణ, ఆక్రమణలు, హక్కుల పరిరక్షణకు సంబంధించిన పలు కీలక అంశాలపై మాదిగ మహా శక్తి ఆధ్వర్యంలో వినతిపత్రాన్ని సమర్పించారు. దళితుల భూముల రక్షణ, రాజ్యాంగబద్ధ హక్కుల పరిరక్షణ మరియు బాధిత కుటుంబాలకు న్యాయం జరిగేలా తక్షణ చర్యలు తీసుకోవాలని కోరారు. సామాజిక న్యాయం, అణగారిన వర్గాల హక్కుల పరిరక్షణ కోసం నా పోరాటం నిరంతరం కొనసాగుతుందని తెలిపారు.

# గొర్రెల కాపరి కుటుంబానికి సానుభూతి తెలిపిన రాజపేట కురుమ సంఘం



**హైదరాబాద్ పల్స్ న్యూస్, జూన్ 04, యాదాద్రి భువనగిరి జిల్లా ప్రతినిధి :** గొర్రెలను మేత కోసం డిసిఎం లో గుంటూరు జిల్లాకు వెళ్లి తిరిగి వస్తుండగా డిండి మండలం ఎర్రగొండపాలెం సమీపంలో ఇటీవల జరిగిన రోడ్డు ప్రమాదంలో నాగర్ కర్నూల్ జిల్లా కోడూరు మండలానికి చెందిన చిటకొండ ఎల్లయ్య మృతి చెందగా 3 డీసీఎంలలో సుమారు 200 గొర్రెలు మృతి చెందడం చాలా బాధాకరమైన విషయమని రాజపేట మండలం కురుమ సంఘం నాయకులు సంతాపం తెలిపారు. గురువారం విలేకరులతో మాట్లాడారు. ఏదో రకంగా గొర్ల కాపర్లకు గొర్రెల మందలపై కుక్కల దాడులు అలాగే పిడుగుపాటుకు పాముకాటుకు మృత్యువుకు గురవుతున్నారన్నారు. రాష్ట్ర ప్రభుత్వం గొర్లకాపర్లు ప్రమాదాలకు గురికాకుండా ప్రభుత్వం తరపున వచ్చే సదుపాయం కల్పించి గొర్ల కాపరులను బలోపేతం చేయాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరారు. ఈ కార్యక్రమంలో గౌర బక్కయ్య, కర్రె వెంకటేష్, రేగు సిద్ధులు, చిన్నం బాలరాజు, రేగు శ్రీశైలం, పోసుగొండ బాబు, గవ్వల భారత్, వట్టిపల్లి రాములు, కురుమ కులస్తులు తదితరులు పాల్గొన్నారు.

Edited, Published and Owned by Konadoddi Naveen Kumar and Printed at Srinith Publications Falcon Printing Press #1-2-201, Shop No.02, Khan Street Zaheerabad 502220.T.G. And Published from #1-2-201, Shop No.02, Khan Street Zaheerabad 502220.T.G. Editor's Konadoddi Naveen Kumar, Dr.Tadhkal Rahul Kumar Reg. No.TEL-TEL/2023/12249. Email.HyderabadPulse23@gmail.com, Web:www.HyderabadPulse.com, Cell: +91-94406 53413, +91-9989834020.

# కోవిడ్ అనంతరం యుక్త వయస్కుల్లో పెరిగిన హిప్ సమస్యలు.. సైంటిస్టుల వెల్లడి

కోవిడ్ మహమ్మారి తర్వాత భారత్‌లో మరో ఆందోళనకర ఆరోగ్య సమస్య వేగంగా పెరుగుతోందని ఆర్థోపెడిక్ నిపుణులు హెచ్చరిస్తున్నారు. ముఖ్యంగా యువకులు, మధ్య వయస్కుల్లో హిప్ జాయింట్ సమస్యలు, అవాస్క్యులర్ నెక్రోసిస్ (ఏవీఎన్) కేసులు గణనీయంగా పెరుగుతున్నాయని వైద్యులు వెల్లడించారు. ఈ సమస్య వల్ల హిప్ ఎముకకు రక్త సరఫరా తగ్గిపోవడం లేదా ఆగిపోవడం జరుగుతుంది. ఫలితంగా తీవ్రమైన నొప్పి, నడవడంలో ఇబ్బంది, కీళ్ల దెబ్బతినడం వంటి సమస్యలు వస్తాయి. ఢిల్లీలో నిర్వహించిన 2వ ఢిల్లీ హిప్ 360 కాన్ఫరెన్స్‌లో నిపుణులు మాట్లాడుతూ కోవిడ్ తర్వాత కాలంలో హిప్ జాయింట్ల నష్టం వేగంగా పెరిగిందని, దీంతో టోటల్ హిప్ రీప్లేస్‌మెంట్ శస్త్రచికిత్సల సంఖ్య కూడా అధికమవుతోందని తెలిపారు. ఈ సమావేశాన్ని ఢిల్లీ ఆర్థోపెడిక్ అసోసియేషన్, ఇండియన్ ఆర్థ్రోప్లాస్టీ అసోసియేషన్ కలిసి నిర్వహించాయి. దేశవ్యాప్తంగా ప్రముఖ ఆర్థోపెడిక్ శస్త్రచికిత్స నిపుణులు ఇందులో పాల్గొని హిప్ జాయింట్ సమస్యలపై తాజా సాంకేతికతలు, చికిత్సా విధానాలపై చర్చించారు.

30 నుంచి 40 ఏళ్ల వయస్సులోనే..

వైద్యులు తెలిపిన ప్రకారం ప్రస్తుతం ఆసుపత్రులకు తీవ్రమైన హిప్ నొప్పి, కుంటుతూ నడవడం, కీళ్లు గట్టిపడటం వంటి సమస్యలతో వచ్చే రోగుల సంఖ్య పెరుగుతోంది. ముఖ్యంగా ఏవీఎన్, ప్రారంభ దశ హిప్ ఆర్థరైటిస్ సమస్యలు 30 నుంచి 40 ఏళ్ల వయసువారిలో ఎక్కువగా కనిపిస్తున్నాయని చెబుతున్నారు.



కోవిడ్ చికిత్స సమయంలో ఎక్కువ మోతాదులో లేదా ఎక్కువకాలం స్టెరాయిడ్లు వాడటం ఏవీఎన్ ప్రమాదాన్ని పెంచే అవకాశముందని పలు అంతర్జాతీయ అధ్యయనాలు సూచించాయి. ముఖ్యంగా ఇప్పటికే రక్తనాళాలు లేదా మెటబాలిజం సంబంధిత సమస్యలు ఉన్నవారిలో ఈ ప్రమాదం మరింత ఎక్కువగా ఉంటుందని నిపుణులు పేర్కొన్నారు. ఏవీఎన్ ప్రారంభ దశలో పెద్దగా లక్షణాలు కనిపించవు. చాలామంది తొలిదశలో వచ్చే తొడ భాగ నొప్పి లేదా గట్టిదనాన్ని సాధారణ కండరాల నొప్పిగా భావించి నిర్లక్ష్యం చేస్తారు. ఫలితంగా సమస్య గుర్తించే సమయానికి హిప్ జాయింట్ తీవ్రంగా దెబ్బతిన్న పరిస్థితి ఏర్పడుతుంది. చివరికి నడక సామర్థ్యాన్ని తిరిగి పొందడానికి హిప్ రీప్లేస్‌మెంట్ శస్త్రచికిత్స అవసరమవుతుంది.

స్టెరాయిడ్లను అధికంగా వాడడమే కారణం..?

కోవిడ్ సమయంలో స్టెరాయిడ్లు అనేక మంది ప్రాణాలను కాపాడినప్పటికీ, కొన్ని సందర్భాల్లో అవి అధికంగా లేదా నియంత్రణ లేకుండా వాడటం వల్ల ఎముకలకు రక్త సరఫరా తగ్గి హిప్ జాయింట్ త్వరగా దెబ్బతినే ప్రమాదం పెరిగింది. ప్రస్తుతం చిన్న వయసులోనే హిప్ ఎముక కుంగిపోవడం, తీవ్రమైన ఆర్థరైటిస్‌తో బాధపడుతూ శస్త్రచికిత్స అవసరమవుతున్న రోగులు ఎక్కువగా కనిపిస్తున్నారని నిపుణులు చెబుతున్నారు. ఈ సమస్యను ప్రారంభ దశలో గుర్తిస్తే జాయింట్‌ను పూర్తిగా మార్చాల్సిన అవసరం లేకుండా చికిత్స చేసే అవకాశాలు ఉంటాయని వైద్యులు సూచిస్తున్నారు. వంటి పరీక్షల ద్వారా తొందరగా గుర్తించడం చాలా కీలకమని చెబుతున్నారు.

హిప్ రీప్లేస్‌మెంట్ రోగుల సంఖ్య పెరిగే చాన్స్..

సమావేశంలో రోబోటిక్ సహాయంతో చేసే హిప్ శస్త్రచికిత్సలు, అధునాతన ఇంప్లాంట్లు, తక్కువ గాయాలతో చేసే విధానాలు, వేగవంతమైన రికవరీ టెక్నిక్స్ వంటి ఆధునిక చికిత్సా పద్ధతులపై కూడా చర్చ జరిగింది. కొత్త సాంకేతికతల వల్ల రోగులు శస్త్రచికిత్స తర్వాత త్వరగా సాధారణ జీవితానికి చేరుకుంటున్నారని నిపుణులు పేర్కొన్నారు. భవిష్యత్తులో హిప్ రీప్లేస్‌మెంట్ అవసరమయ్యే రోగుల సంఖ్య భారత్‌లో మరింత పెరిగే అవకాశం ఉందని నిపుణులు హెచ్చరిస్తున్నారు. అందుకే కోవిడ్ తర్వాత కూడా కొనసాగుతున్న హిప్ నొప్పిని నిర్లక్ష్యం చేయకుండా వెంటనే ఆర్థోపెడిక్ వైద్యులను సంప్రదించాలని సూచిస్తున్నారు. అలాగే స్టెరాయిడ్లను వైద్యుల సలహా మేరకే వాడాలని, అవగాహన పెంచడం ద్వారా యువతలో తీవ్రమైన కీళ్ల నష్టం, వైకల్యాన్ని తగ్గించవచ్చని నిపుణులు చెబుతున్నారు.

## గర్భధారణ సమయంలో డయాబెటిస్ వస్తే
# అది దేనికి సంకేతం.. అధ్యయనం ఏం చెబుతోంది..?



గర్భధారణ సమయంలో వచ్చే గెస్టేషనల్ డయాబెటిస్‌ను చాలా మంది తాత్కాలిక సమస్యగానే భావిస్తారు. సాధారణంగా ప్రసవం తర్వాత రక్తంలో చక్కెర స్థాయిలు మామూలుకు రావడంతో సమస్య ముగిసిపోయిందని అనుకుంటారు. అయితే తాజా అధ్యయనం ప్రకారం ఈ పరిస్థితి భవిష్యత్తులో టైప్-2 డయాబెటిస్ ప్రమాదాన్ని పెంచే సంకేతంగా ఉంటుందని శాస్త్రవేత్తలు హెచ్చరిస్తున్నారు. ముఖ్యంగా గర్భధారణకు ముందు సాధారణ బరువు ఉన్న మహిళల్లో కూడా ఈ ప్రమాదం కనిపించిందని పరిశోధకులు వెల్లడించారు. స్వీడన్‌లో లక్షలాది మహిళల ఆరోగ్య వివరాలను పరిశీలించిన ఈ అధ్యయనం ఇ-క్లినికల్ మెడిసిన్ జర్నల్‌లో ప్రచురితమైంది. గర్భధారణకు ముందు శరీర బరువు, గెస్టేషనల్ డయాబెటిస్, ఆ తర్వాత టైప్-2 డయాబెటిస్ వచ్చే అవకాశాల మధ్య సంబంధాన్ని పరిశోధకులు విశ్లేషించారు. గర్భధారణ సమయంలో శరీరం ఇన్సులిన్‌ను ఎలా నిర్వహిస్తుందో పరీక్షించే స్ట్రెస్ టెస్ట్ లాంటిదిగా గెస్టేషనల్ డయాబెటిస్ పనిచేస్తుందని అధ్యయనం సూచించింది.

**భవిష్యత్తులోనూ డయాబెటిస్ వస్తుందా..**

గర్భధారణ సమయంలో రక్తంలో చక్కెర స్థాయిలు పెరగడం భవిష్యత్తులో బయటపడే గ్లూకోజ్ నియంత్రణ సమస్యలకు ముందస్తు సంకేతంగా ఉండే అవకాశం ఉందని నిపుణులు చెబుతున్నారు. గెస్టేషనల్ డయాబెటిస్ అంటే గర్భధారణ సమయంలో శరీరం రక్తంలో చక్కెర స్థాయిలను సరిగా నియంత్రించలేకపోవడం. సాధారణంగా ఇన్సులిన్ అనే హార్మోన్ రక్తంలోని చక్కెరను కణాల్లోకి తీసుకెళ్లి శక్తిగా ఉపయోగించేలా చేస్తుంది. కానీ గర్భధారణ సమయంలో ప్లాసెంటా విడుదల చేసే కొన్ని హార్మోన్లు ఇన్సులిన్ ప్రభావాన్ని తగ్గిస్తాయి. అప్పుడు శరీరం తగినంత ఇన్సులిన్ తను యారు చేయలేకపోతే రక్తంలో చక్కెర స్థాయిలు పెరుగుతాయి. ఈ సమస్య ఉన్న చాలా మంది మహిళల్లో స్పష్టమైన లక్షణాలు కనిపించవు. అందుకే గర్భధారణ సమయంలో చేసే సాధారణ రక్తపరీక్షల ద్వారా దీన్ని గుర్తిస్తారు. ఆహార నియంత్రణ, వ్యాయామం, కొన్ని సందర్భాల్లో మందులు లేదా ఇన్సులిన్‌తో దీనిని నియంత్రించవచ్చు. అయినప్పటికీ ఇది శరీరంలో చక్కెర నియంత్రణ వ్యవస్థపై ఒత్తిడి ఉందనే సంకేతంగా భావిస్తున్నారు.

**వ్యాధి వచ్చే అవకాశం ఎక్కువే..**


పరిశోధకులు లక్షకు పైగా తొలి గర్భధారణ కలిగిన మహిళల ఆరోగ్య రికార్డులను పరిశీలించారు. గెస్టేషనల్ డయాబెటిస్ వచ్చిన మహిళల్లో భవిష్యత్తులో టైప్-2 డయాబెటిస్ వచ్చే అవకాశం గణనీయంగా ఎక్కువగా ఉన్నట్లు తేలింది. ఊబకాయం ఉన్న మహిళల్లో ప్రమాదం అత్యధికంగా కనిపించినప్పటికీ, సాధారణ బరువు ఉన్న మహిళలు కూడా ఈ సమస్య నుంచి పూర్తిగా రక్షణ పొందలేదని అధ్యయనం వెల్లడించింది. అదే బరువు ఉన్న ఇతర మహిళలతో పోలిస్తే గెస్టేషనల్ డయాబెటిస్ వచ్చిన వారిలో ప్రమాదం ఎక్కువగా కనిపించింది. నిపుణుల ప్రకారం గర్భధారణ అనేది భవిష్యత్తు ఆరోగ్య పరిస్థితులను ముందుగానే తెలియజేసే ఒక విండో లాంటిది. ఈ సమయంలో శరీరం అధికంగా పనిచేయాల్సి రావడం, హార్మోన్లలో పెద్ద మార్పులు జరగడం వల్ల ముందుగా గుర్తించని బలహీనతలు బయటపడతాయి.

**ముందస్తుగా స్పందించాలి..**

గర్భధారణ సమయంలో రక్తంలో చక్కెర పెరగడం అంటే ఇన్సులిన్ ఉత్పత్తి చేసే కణాలు ఇప్పటికే ఒత్తిడిలో ఉన్నాయని సూచించవచ్చు. ప్రసవం తర్వాత చక్కెర స్థాయిలు మామూలు అయినప్పటికీ, ఇన్సులిన్ రెసిస్టెన్స్‌కు సంబంధించిన ప్రమాదం పూర్తిగా తొలగిపోదు. వయస్సు పెరగడం, జీవనశైలి, జన్యుపరమైన కారణాలు, బరువు పెరగడం వంటి అంశాలు తర్వాత టైప్-2 డయాబెటిస్ ప్రమాదాన్ని మరింత పెంచుతాయి. అందుకే గెస్టేషనల్ డయాబెటిస్‌ను భవిష్యత్తులో వచ్చే ఆరోగ్య సమస్యలకు ముందస్తు హెచ్చరికగా పరిగణిస్తున్నారు. అయితే గెస్టేషనల్ డయాబెటిస్ వచ్చిన ప్రతి మహిళకూ టైప్-2 డయాబెటిస్ వస్తుందని కాదు. ప్రమాదం పెరుగుతుందని మాత్రమే అధ్యయనం చెబుతోంది. ప్రసవం తర్వాత కూడా క్రమం తప్పకుండా రక్తంలో చక్కెర పరీక్షలు చేయించుకోవడం, సమతుల ఆహారం తీసుకోవడం, వ్యాయామం చేయడం, బరువును నియంత్రణలో ఉంచడం, వైద్యుల పర్యవేక్షణలో ఉండడం ద్వారా భవిష్యత్తు ప్రమాదాన్ని తగ్గించుకోవచ్చని నిపుణులు సూచిస్తున్నారు. తల్లిపాలు ఇవ్వడం కూడా కొంతవరకు మెటబాలిజం ఆరోగ్యానికి సహాయపడుతుందని పరిశోధకులు చెబుతున్నారు.

# ఈ లక్షణాలు కనిపిస్తే శరీరంలో మెగ్నీషియం లోపించినట్లే.. ఏం చేయాలంటే..

ఆందోళన, తరచూ కండరాలు పట్టేయడం, మైగ్రేన్ తలనొప్పులు వంటి సమస్యలను ఒత్తిడి కారణంగా వచ్చే సమస్యలుగా చాలా మంది భావిస్తూ ఉంటారు. అయితే అన్ని సందర్భాల్లో ఇవి ఒత్తిడి కారణంగా వచ్చే సమస్యలు కాదని కొన్ని సందర్భాల్లో ఇవి శరీరంలో మెగ్నీషియం లోపానికి సంకేతాలు కావచ్చని పోషకాహార నిపుణులు చెబుతున్నారు. నరాల పనితీరు, కండరాల ఆరోగ్యం, శరీరానికి విశ్రాంతి కలిగించే ప్రక్రియల్లో మెగ్నీషియం కీలక పాత్ర పోషిస్తుంది. ఈ ఖనిజం తక్కువైతే శరీరంలో పలు మార్పులు కనిపిస్తాయని నిపుణులు చెబుతున్నారు. మెగ్నీషియం లోపం కారణంగా శరీరంలో కనిపించే మార్పుల గురించి వారు వివరిస్తున్నారు.




**ఆందోళన ముఖ్య లక్షణం..**

మెగ్నీషియం లోపం వల్ల కనిపించే ముఖ్యమైన లక్షణాల్లో ఆందోళన ఒకటి. శరీరానికి ప్రశాంతత కలిగించే గాబా (+ూదీూ) అనే న్యూరోట్రాన్స్‌మిటర్ పనితీరుకు మెగ్నీషియం అవసరం. మెగ్నీషియం స్థాయిలు తగ్గిపోతే ఈ న్యూరోట్రాన్స్‌మిటర్ ప్రభావితం కావడంతో గుండె దడ, ఆందోళన, కొన్ని సందర్భాల్లో పానిక్ అటాక్స్ కూడా రావచ్చని నిపుణులు చెబుతున్నారు. తరచూ కండరాలు పట్టేయడం లేదా కండరాల్లో చిమ్మటలు రావడం కూడా మెగ్నీషియం లోపానికి సంకేతాలే. కండరాల సంకోచం, విస్తరణ ప్రక్రియలకు కూడా మెగ్నీషియం చాలా అవసరం. శరీరంలో దీని స్థాయి తగ్గితే నరాలు అధికంగా స్పందించి కాళ్లు, పాదాలు, కంటి పలకల వద్ద అకస్మాత్తుగా కండరాలు కుదించుకుపోవడం, కంపించడం వంటి సమస్యలు తలెత్తుతాయి.

**తరచూ తలనొప్పి వస్తే..**

తరచూ వచ్చే మైగ్రేన్ తలనొప్పులకు కూడా మెగ్నీషియం లోపం కారణమని నిపుణులు చెబుతున్నారు. నరాల వ్యవస్థ, రక్తనాళాల పనితీరును సమతుల్యంలో ఉంచడంలో మెగ్నీషియం ముఖ్య పాత్ర పోషిస్తుంది. ఈ ఖనిజం తక్కువైతే మైగ్రేన్‌ను ప్రేరేపించే న్యూరోట్రాన్స్‌మిటర్లు, రక్తనాళాల మార్పులు ఎక్కువయ్యే అవకాశం ఉంటుంది. ఈ లక్షణాలు తరచూ కనిపిస్తే వైద్యులను సంప్రదించి రక్తపరీక్షలు లేదా మూత్రపరీక్షలు చేయించుకోవాలని నిపుణులు సూచిస్తున్నారు. అవసరమైతే వైద్యుల సలహాతో మెగ్నీషియం సప్లిమెంట్లు తీసుకోవచ్చని చెబుతున్నారు. అలాగే ఆకుకూరలు, డ్రైఫ్రూట్స్, గింజలు, పప్పుధాన్యాలు వంటి మెగ్నీషియం అధికంగా ఉండే ఆహారాలను రోజువారీ ఆహారంలో చేర్చుకోవడం ద్వారా శరీరానికి అవసరమైన మెగ్నీషియం అందుతుందని నిపుణులు సూచిస్తున్నారు.

# అంకతి సుదర్శన్ కుటుంబానికి గొంగిడి సునీత పరామర్శ



**హైదరాబాద్ పల్స్ న్యూస్, జూన్ 04, యాదాద్రి భువనగిరి జిల్లా ప్రతినిధి** : రాజపేట మండలం బీఆర్ఎస్ సీనియర్ నాయకులు అంకతి సుదర్శన్ మృతి చెందగా కుటుంబాన్ని మాజీ ఎమ్మెల్యే గొంగిడీ సునీత మహేందర్ రెడ్డి బుధవారం సాయంత్రం పరామర్శించారు. మృతదేహం పై పూలమాలవేసి నివాళులు అర్పించారు. కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షుడు సట్టు తిరుమలేష్, మహిళా అధ్యక్షురాలు ఎడ్ల బాలలక్ష్మి, జల సాధన సమితి కన్వీనర్ ఎస్సీ సెల్ నియోజకవర్గ నాయకులు ఎర్రగోకుల జశ్వంత్, రాజపేట పట్టణ శాఖ అధ్యక్షులు బేడిద వీరేశం, మాజీ పిఎసిఎస్ వైస్ చైర్మన్ సందెల వెంకటేశం, అంకతి నర్సయ్య, గజ్జెల్ల రాజు లు ఉన్నారు.

# లా సెట్ ఫలితాలు విడుదల

**హైదరాబాద్ పల్స్ న్యూస్, హైదరాబాద్**

తెలంగాణవ్యాప్తంగా న్యాయ విద్య కోర్సుల్లో ప్రవేశాల కోసం నిర్వహించిన టీజీ లాసెట్ - 2026 ఫలితాలు విడుదలయ్యాయి. మూడేళ్లు, ఐదేళ్ల ఎల్‌ఎల్‌బీ కోర్సులతో పాటు పీజీ స్థాయి ఎల్‌ఎల్‌ఎం కోర్సుల్లో ప్రవేశాలకు ఉస్మానియా వర్సిటీ ఈ పరీక్షను నిర్వహించింది. పరీక్ష రాసిన అభ్యర్థులు అధికారిక వెబ్‌సైట్law-cet.tgche.ac.in ఓపెన్ చేసి ఫలితాలను చెక్ చేసుకోవచ్చు. హోంపేజీలో హాల్ టికెట్ నంబర్, పుట్టిన తేదీ వివరాలను నమోదు చేసి అభ్యర్థులు తమ ర్యాంక్ కార్డులను సులభంగా డౌన్‌లోడ్ చేసుకోవచ్చు.

# ఉపాధి హామీ కూలీల ఉత్తుత్తి పెళ్లి



**హైదరాబాద్ పల్స్ న్యూస్,మెదక్**

మెదక్ జిల్లా నర్సాపూర్ మండలం నత్నాయిపల్లిలో గురువారం ఒక ఆసక్తికర సంఘటన జరిగింది. ఉపాధి హామీ పనుల ప్రాంతంలో తోటి కూలీలు బిక్షపతి, పుణ్యమ్మ దంపతులకు సరదాగా ఉత్తుత్తి పెళ్లి చేశారు. అడవిలోని ఆకులు, పువ్వులతో దండలు తయారు చేసి ఒకరికొకరు వేయించారు. పచ్చటి ఆకులను అక్షింతలుగా మార్చి తలంబ్రాలు పోయించారు. ఈ వినూత్న వేడుకతో ఉపాధి హామీ పని ప్రదేశంలో నవ్వులు పూసి, పండుగ లాంటి సందడి వాతావరణం నెలకొంది.